TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 168 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . గురువారం 14 మే 2026 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

## ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉబర్ (Uber) సంస్థకు సూచించారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు.

**హైదరాబాద్, మే 13 (నిజాయితీ):**
ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (CEO) దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రితో జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయింది. ఉబర్ సంస్థ వ్యాపార కార్యకలాపాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.

హైదరాబాద్ లో ఉన్న ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు ఖోస్రోషాహి గారు తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన తొలి సెంటర్ ఇదేనని, ఇక్కడ 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్లు వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తిని వ్యక్తీకరించారు. భవిష్యత్తులో మరింత విస్తరణ చేపడుతామని తెలిపారు. అందుకు ప్రభుత్వ సహకారం ఉండాలని ముఖ్యమంత్రిని కోరారు.

దేశంలోని ప్రధాన నగరాల్లో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారిందని ముఖ్యమంత్రి గారు ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఇది మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఉబర్ ప్రతినిధులకు సూచించారు.

తగిన పార్కింగ్ సౌకర్యాలు లేక మెట్రో స్టేషన్ల వంటి ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈవీ ఛార్జింగ్ సెంటర్లతో పాటు పార్కింగ్ సెంటర్ల ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ముఖ్యమంత్రి గారి సూచనలపై సమగ్రంగా అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధి బృందం తెలిపింది.

హైదరాబాద్‌కు సమీపంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ గురించి ప్రతినిధులకు ముఖ్యమంత్రి గారు వివరించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించే ఈ సిటీ ప్రపంచంలోనే ప్రత్యేకమైనదని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 500 కంపెనీలను ఫ్యూచర్ సిటీకి ఆహ్వానిస్తున్నామని, ఇప్పటికే పలు సంస్థలు తమ కార్యకలాపాల కోసం ముందుకు వచ్చాయన్నారు.

శంషాబాద్ విమానాశ్రయానికి 25 కిలోమీటర్ల దూరంలోనే చేపట్టిన ఫ్యూచర్ సిటీ ప్రాధాన్యతను వివరించారు. గత డిసెంబర్‌లో ఇక్కడ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో 100కు పైగా కంపెనీలు పాల్గొని పెట్టుబడులకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ కార్యాలయ నిర్మాణానికి దారా ఖోస్రోషాహి గారు ఆసక్తి చూపించారు.

ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (CBO) మధు కన్నన్ గారు, ఉబర్ ఇండియా & సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్ గారు, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ గారు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి గారు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ళ రెండో దశపై కీలక అప్డేట్ ఇచ్చిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మే 13 (నిజాయితీ):**
తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకం విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త చెప్పారు. పేదలందరికీ సొంతింటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో దశను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

ఇందిరమ్మ ఇళ్ళ పథకం రెండో దశ అమలుపై చర్చ ఇందిరమ్మ ఇళ్ళ పథకం రెండో దశ అమలు విధానాలను ఈ నెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి అంతిమ రూపం ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్ లో ఆ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ళు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, గత ప్రభుత్వం హైదరాబాద్‌కు 20-30 కిలోమీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి నగరంలో ఉపాధి ఉన్న పేదలకు కేటాయించడం వల్ల లబ్ధిదారులు ఆ ఇళ్లలో ఉండటానికి నిరాకరిస్తున్నారని, క్షేత్రస్థాయి సమస్యలు తెలిసినట్లు పేర్కొన్నారు. ఈ తప్పిదాన్ని పునరావృతం చేయకుండా, ప్రస్తుతం పేదలు నివసిస్తున్న ప్రాంతాల నుంచి 5-8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసేలా ప్రతిపాదనలు రాష్ట్రంలో నియోజకవర్గాలను యూనిట్‌గా తీసుకొని ప్రభుత్వ భూములు, భూదాన భూములు, మురికివాడలు, పాత ఇళ్లు శిథిలమైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల ప్రతిపాదనలు రూపొందించేటప్పుడు ప్రజా ప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వాములను చేయాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో సొంత స్థలం ఉన్న అర్హులందరికీ ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు.

ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక డ్రైవ్ రెండు పడకగదుల ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, వారి ప్రస్తుత నివాసాలకు సమీపంలోనే ఇళ్లు కేటాయించాలని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పేదరికమే ఏకైక అర్హతగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ఎలాంటి రాజకీయ ప్రమేయాలకు తావు లేదని స్పష్టం చేశారు.



ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో ఇంజనీరింగ్ ఎగుమతి ప్రోత్సాహక మండలి (EEPC India) ప్రాంతీయ చైర్మన్ రామన్ రఘు గారు, రీజినల్ డైరెక్టర్ జేపీ రాజగోపాల్ రావు గారు మర్యాదపూర్వకంగా కలిశారు.
- టిపిసిసి మెడికల్ & హెల్త్ చైర్మన్ డాక్టర్ ఎం. రాజీవ్




TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

నిజాలను నిర్భయంగా
ప్రజల ముందుకు తీసుకు వెళ్లే
తెలుగు దినపత్రికతో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని
జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
9441946907

గురువారం
మే 14, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పాలీసెట్-2026 ప్రవేశ పరీక్ష

## 93.64 హాజరుశాతం నమోదు - పాలిసెట్ కన్వీనర్ మదన్ మోహన్



**నాగర్‌కర్నూల్, మే 13 (నిజాయితి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో పాలీసెట్-2026 ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా పాలీసెట్ కన్వీనర్ మదన్‌మోహన్ తెలిపారు. జిల్లాకేంద్రంలో మొత్తం 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, బిజినపల్లి మండలం పాలెంలో మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2912 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 2727 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. దీంతో జిల్లాలో మొత్తం హాజరు శాతం 93.64గా నమోదైనట్లు పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించి భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే వైద్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ టీంలను కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సేవలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన పోలీస్, రెవెన్యూ, హెల్త్ తదితర శాఖల అధికారులు, సిబ్బందికి జిల్లా పాలిసెట్ కన్వీనర్ మదన్‌మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అబ్జర్వర్ మల్లయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన

## జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ IPS.

- ఎఫ్.ఐ. ఆర్ నుండి చార్జిషీట్ వరకు ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలి.
- బాధితులకు సకాలంలో న్యాయం జరిగే విధంగా చూడడమే మన ప్రధాన బాధ్యత.
- వేగంగా, పారదర్శకంగా కేసుల విచారణ జరగాలి.





**నాగర్‌కర్నూల్, మే 13 (నిజాయితి):** జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ IPS. డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలతో నెలవారి నేరా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ IPS. జిల్లాలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్ట్ మానిటరింగ్, డయల్ 100 కాల్స్, సీసీ కెమెరాల ఇన్స్టాలేషన్, ప్రజా ఫిర్యాదులపై స్పందన, సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు నగదు రిఫండ్, దొంగతనం కేసులలో డిటెక్షన్, మర్డర్, అనుమానాస్పద మృతి కేసులలో డిటెక్షన్ మొదలైన అంశాలు సమీక్షించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రత పై నిరంతరం ప్రజల్లో అవగాహన వచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని. పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని పాత నేరస్తులు, రౌడీ షీటర్ల పై నిఘా ఉంచి నిరంతరం తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీలు సాయి వెంకట్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్, శ్రీనివాసులు, సిఐలు మరియు ఎస్ఐలు స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంది



**ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం. కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి, రవాణా, హమాలి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి, నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలి ,**

**నాగర్‌కర్నూల్, మే 13 (నిజాయితి):** బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పట్టణంలోని నెల్లికొండ మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్కెట్ యార్డులో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు, రవాణా సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్కడే పని చేస్తున్న బీహార్ నుంచి వచ్చిన కూలీలతో కలెక్టర్ మాట్లాడారు ఇంకా అవసరమైన కూలీలను రప్పించేలా చూడాలని వారిని కోరారు. రోజుకు ఎన్ని లారీల్లో లోడింగ్ అన్లోడింగ్ ప్రక్రియ జరుగుతుందని కూలీలను అడిగి తెలుసుకున్నారు రోజువారి కూలీలు అందుతున్నాయా లేదా అని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు కొనుగోలు ప్రక్రియపై వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ఆయన నేరుగా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ముఖ్యంగా ధాన్యం అమ్మకాల సమయంలో ఆలస్యం, తూకం ప్రక్రియలో పారదర్శకత, చెల్లింపుల జాప్యం వంటి అంశాలపై రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరించే విధంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ,ఛఛ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొక్కజొన్న రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనలు మరియు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

రైతులు తమ పంటను మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన వెంటనే తూకం ప్రక్రియ పూర్తి చేయాలని, ఎలాంటి అనవసర ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. ధాన్యం నాణ్యత పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు అనంతరం రైతుల ఖాతాల్లో చెల్లింపులు త్వరితగతిన జమయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు పండించిన వరి ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత దెబ్బతినకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం జిల్లాలో ముందుగా గుర్తించిన గోదాములలో ధాన్యాన్ని భద్రపరచి, ప్రభుత్వ కేటాయింపుల ప్రకారం సంబంధిత మిల్లులకు సమయానుకూలంగా తరలించాలని తెలిపారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రైతులు తమ ధాన్యాన్ని విక్రయించిన అనంతరం వారికి రావలసిన నగదు చెల్లింపులను ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ఎటువంటి అసౌకర్యాలు ఎదురుకాకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, సజావుగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా హమాలి సమస్యలు లేదా రవాణా సమస్యలు ఏర్పడకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో హమాలి, రవాణా లోడింగ్ అన్లోడింగ్ ప్రక్రియ వంటి ఇబ్బందులకు తావులేకుండా ఒకటి బంతి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు కూడా మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తీసుకురావాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అమరేందర్ మార్క్ ఫైడ్ డి ఎం తమీన , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, నాగర్ కర్నూల్ ఆర్ డి ఓ సురేష్ బాబు ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల భాగస్వామ్యం కీలకం

# నాగర్‌కర్నూల్‌లో విద్యాభివృద్ధిపై అవగాహన సదస్సు

## పాఠశాలల పర్యవేక్షణలో ప్రజాప్రతినిధులు చురుకుగా ఉండాలి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది,

## ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,











**నాగర్‌కర్నూల్, మే 13 (నిజాయితి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ సర్పంచులు, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ సభ్యులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని డీ.కేఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో, విద్యా వారోత్సవాల్లో భాగంగా, విద్యాభివృద్ధిపై అవగాహన సదస్సులో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి హాజరయ్యారు.

కార్యక్రమాన్ని సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, డిజిటల్ విద్య, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు చొరవ చూపినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

ప్రతి సర్పంచ్, వార్డు సభ్యుడు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను తరచూ సందర్శించి విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణ వంటి అంశాలను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల మానేసే విద్యార్థుల సంఖ్య తగ్గించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యాభివృద్ధి ద్వారా మాత్రమే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామ పరిధిలో ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల పట్ల పూర్తి అవగాహన కల్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచేలా సర్పంచులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...., గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాల పెంపుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు.

గ్రామాల్లో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల ఆకర్షణలో పడి ఆర్థికంగా దెబ్బ తినడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తులను నాశనం చేసుకుంటున్నారని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా అందుతుందని అందుకు అనుగుణంగా సర్పంచులు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ...., జిల్లా విద్యా రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు అందజేయడంతోపాటు,విద్యార్థుల అభ్యున్నతికి చేపడుతున్న చర్యలు, పదో తరగతిలో సాధించిన ఫలితాలపై వివరించారు. విద్యార్థుల నమోదు పెంపు, మధ్యాహ్న భోజన పథకం అమలు, డిజిటల్ తరగతులు, పాఠశాలల ఆధునీకరణ వంటి అంశాలపై చర్చించారు.

ఈ సదస్సులో పాల్గొన్న సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు తమ గ్రామాలు, వార్డుల పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, వెంకటేశ్వర్ల శెట్టి, నియోజకవర్గ పరిధిలోని మండలాల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ... https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పరారీలో ఉన్నాడు గోడపై దర్శనమిచ్చిన పోస్టర్లు

**హైదరాబాద్ :** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పరారీలో ఉన్నాడంటూ ఉదయం వెలసిన పోస్టర్లు హైదరాబాద్‌లో చర్చనీయాంశంగా మారాయి. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో ఉదయం ఈ తరహా పోస్టర్లు వెలిశాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు వ్యతిరేకంగా ఉన్న ఈ పోస్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు అంటించడం కలకలం రేపింది.రాజకీయ వర్గాల్లో ఆసక్తి : శేరిలింగంపల్లిలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలైన గచ్చిబౌలి ఫ్లై ఓవర్, నలగండ్ల ఫ్లై ఓవర్‌తో పాటు మున్సిపల్ జోనల్ కార్యాలయ పరిసరాల్లో ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో బండి భగీరథ్ పరారీలో ఉన్నాడంటూ ఆ పోస్టర్లలో పెద్ద పెద్ద అక్షరాలతో రాశారు.




పబ్లిక్ ప్రదేశాల్లో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ స్థాయిలో పోస్టర్లు ఉండటంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అయితే, ఈ పోస్టర్లను ఎవరు అంటించారు దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు వీటిని తొలగించే ప్రక్రియను చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.విచారణకు భగీరథ్ గైర్హాజరు : పోలీసుల విచారణకు బండి భగీరథ్ హారాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు, జ రుకాలేదు. పోక్సో కేసు విచారణ కోసం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని ఆయనకు పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. భగీరథ్ తన మైనర్ కుమార్తెను వేధిస్తున్నాడంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్లో ఈ నెల 8న(శుక్రవారం రాత్రి) పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.ఈ అంశంలో తెలంగాణలో రాజకీయంగా వివాదాలు కొనసాగుతున్నాయి. బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ కొన్ని మహిళా సంఘాలు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు. కొంత మంది మెట్రోలో పోస్టర్స్‌ను చూపుతూ అతన్ని రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్‌నే వదల్లేదు బండి భగీరథ్‌ను ఎందుకు వదిలేస్తాం



**హైదరాబాద్, మే 13:** తప్పు చేస్తే తన కుమారుడిని శిక్షించాలంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తాను అభినందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తన చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం బండి సంజయ్‌కు వచ్చిందన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో సామ రామ్మోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని బండి సంజయ్‌ను డిమాండ్ చేశారు.టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌నే వదలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బండి సంజయ్ కుమారుడిని ఎందుకు వదిలేస్తుందని ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ విషయంలో బీజేపీ నేతలకు, బీఆర్ఎస్ నాయకులు సహకరిస్తున్నారని విమర్శించారు. తనకున్న అధికారంతో ఈ కేసును బండి సంజయ్ తారుమారు చేసే అవకాశముందని సందేహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేసి.. ఈ కేసు విచారణకు సహకరించాలని సామ డిమాండ్ చేశారు. బండి సంజయ్‌కి సొంత పార్టీలోనే వ్యతిరేక వర్గం ఎక్కువైందన్నారు. తప్పు చేసిన వారిని వదిలే సమస్యనే లేదన్నారు. తప్పు చేయనప్పుడు విచారణ ఎదుర్కొనేందుకు భయం ఎందుకు? అంటూ బండి సంజయ్‌ను సామ రామ్మోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

# నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటన అత్యంత దురదృష్టకరం

**దేవరకొండ, మే 13 :** దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటన అత్యంత దురదృష్టకరం అని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆయన దుయ్యబట్టారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైందన్నారు. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైంది అని ఆయన గుర్తు చేశారు.జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారిందన్నారు. దేశ



వ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. అలాగే సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలన్నారు. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలన్నారు

# ఐటీ కట్టకున్నా మద్యం దుకాణాలు ఎలా నిర్వహిస్తున్నారు - బినామీలపై ఆదాయపన్నుశాఖ నజర్

**హైదరాబాద్ :** రాష్ట్రంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న లైసెన్సుదారుల ఆర్థిక స్థితిగతులపై ఆదాయపు పన్నుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పన్ను చెల్లింపునకు నోచుకోని వారు కోట్లు వెచ్చించి మద్యం దుకాణాల లైసెన్సులు పొందడంపై ఆరా తీస్తోంది. ఐటీ అధికారుల పరిశీలనలో మద్యం వ్యాపారం పేరుతో బినామీల బాగోతం ఇటీవల వెలుగులోకి వచ్చింది. దీంతో రాష్ట్రంలోని 2,620 మంది లైసెన్స్ దారుల ఆర్థిక పరిస్థితిపై నజర్‌పెట్టింది.రాష్ట్రంలో 2025-2027కి సంబంధించి 2వేల 620 మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఇందులో గౌడ సామాజిక వర్గానికి 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 95 చొప్పున రిజర్వేషన్ కింద 786 దుకాణాలు కేటాయించారు. మరో 1,834 దుకాణాలు జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఈ లైసెన్సుల వెనుక వేల కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి. 2025-2027కి 2వేల 620 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా 95 వేల 600 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి 3 లక్షల నాన్-రిఫండబుల్ రుసుము కింద ప్రభుత్వానికి ఏకంగా 2వేల 869 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా మొత్తం ఎక్సైజ్ ఆదాయం రికార్డు స్థాయిలో 40వేల209 కోట్లు వచ్చినట్లు అబ్కారీ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలి



కంగా జప్తు : రాష్ట్రంలోని 2వేల 620 మద్యం దుకాణాలను జనాభా ఆధారంగా ఆరు స్లాబుల కింద కేటాయించారు. రూ.50 లక్షల నుంచి రూ.కోటి 10 లక్షల వరకు లైసెన్స్ దారులు వ్యయం చేయాల్సి ఉంటుంది. అయితే లైసెన్సు సామర్థ్యం నిజంగా ఉందా? అనే ప్రశ్న ఆదాయపు పన్ను శాఖ అధికారుల్లో అనుమానాలకు తావిస్తోంది. హైదరాబాద్ చందానగర్ గంగారంలోని భవానీ వైన్స్ పేరిట నడుస్తున్న మద్యం దుకాణాన్ని, దానికి అనుబంధంగా ఉన్న బ్యాంకు ఖాతాను ఈ నెల 6న ఐటీశాఖ తాత్కాలికంగా జప్తు చేసింది.బినామీలపై ఐటీ నజర్ : ఈ దుకాణంలో నెలకు 4 కోట్ల టర్నోవర్ జరిగినట్లు అధికారులు గుర్తించారు. తెలంగాణ రిటైల్ మద్యం విధానం ప్రకారం షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలకు ప్రత్యేకంగా కేటాయించిన లైసెన్సు కింద చింతకింది సురేష్ అనే వ్యక్తి దుకాణానికి లైసెన్సు పొందారు. లైసెన్సు ఆయన పేరు మీద ఉన్నప్పటికీ పెట్టుబడి వేరొకరిది. నిర్వహణ మరొకరిది. కింద స్పష్టమైన నేరమని అధికారులు భావిస్తున్నారు. వివరాలను పరిశీలిస్తున్న అధికారులు : హైదరాబాద్‌లో బినామీ కేసు వెలుగులోకి రావడంతో రాష్ట్రంలోని అన్ని లైసెన్సుదారులపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుతం 2,620 మంది లైసెన్సుదారుల బ్యాంకు లావాదేవీలు, ఆస్తి వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కోటా కింద లైసెన్సు పొందిన వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. లైసెన్సు పొందిన వారి ఆర్థిక వనరులు, వారి ఆదాయపు పన్ను ఫైలింగ్‌ను తనిఖీ చేస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా లైసెన్సు పొందిన వ్యక్తికి మెట్రో స్లాబ్ కింద రూ.కోటీ 10 లక్షల వార్షిక లైసెన్సు ఫీజు చెల్లించే స్థోమత ఉందా అనేది పరిశీలనలో కీలకాంశంగా మారింది.

# బండి భగీరథ్ పోక్సో కేసు.. జూబ్లీహిల్స్ మైనర్ రేప్‌ను గుర్తు చేసిన అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్ :**తెలంగాణలో తీవ్ర దుమారం రేపుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి.. ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. ఈ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారని.. అయితే గతంలో వారి ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన ఘటనలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అసదుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ మైనర్ బాలికపై అత్యాచార ఘటన.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిందని.. అప్పుడు ఏం చేశారని నిలదీశారు.2022లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జూబ్లీహిల్స్ మైనర్ బాలిక అఘాయిత్యం కేసును ప్రస్తావించిన అసదుద్దీన్ ఒవైసీ.. ఈ కేసులో ఒక ప్రభుత్వ బోర్డు ఛైర్మన్ కుమారుడు నిందితుడిగా ఉన్నాడని తీవ్ర ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. అయితే జూబ్లీహిల్స్ మైనర్ బాలిక రేప్ కేసులో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన కేసుపై అప్పుడు మౌనంగా ఉండి.. ఇప్పుడు జరిగిన ఘటనలపై మాత్రం.. అరిచి గోల చేయడం బీఆర్ఎస్ నేతలు అనుసరిస్తున్న




ద్వంద్వ నీతికి నిదర్శనం అంటూ అసదుద్దీన్ ఓవైసీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలోనే బండి సంజయ్ కుమారుడి కేసును ప్రస్తావించారు. బండి భగీరథ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న వారు.. ఆరోజున ఏం - ఉన్నట్లు బీఆర్ఎస్ నేతలు నటిస్తున్నారని.. కానీ గతంలో ఒక ఆలయం సమీపంలో జరిగిన ఘటన విషయంలో ఎలా వ్యవహరించారు, ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అనేది ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ.. వ్యవస్థలను ఎలా ఉపయోగించుకుందో మర్చిపోయి ఆ పార్టీ నేతలు ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో జరిగిన నిజాలను కప్పిపుచ్చి.. రాజకీయ ప్రయోజనం ఉండదని తేల్చి చెప్పారు. ఇది బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ అవుతుందని హెచ్చరించారు.ఇక బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఇతర నేతల తీరుపై తీవ్రంగా మండిపడిన అసదుద్దీన్ ఒవైసీ.. బీఆర్ఎస్ పార్టీ పగ్గాలను మళ్లీ కేసీఆర్ తన హితవు పలికారు. ఎందుకంటే కేసీఆర్ తర్వాత పార్టీ బాధ్యతలు చేపట్టిన వారికి జ్ఞాపకశక్తి చాలా తక్కువగా ఉన్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన ఘటనలు మర్చిపోయి.. ఇప్పుడు నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.

# ప్రశాంతంగా పాలీసెట్ పరీక్ష.. 92.08 శాతం మంది హాజరు



**నారాయణపేట :** రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా పాలీసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. శ్రీనివాసులు తెలిపారు. నారాయణపేటలో 3 కేంద్రాలు, కొస్గిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1,330 విద్యార్థులకు గాను 1,225 మంది అభ్యర్థులు పరీక్ష రాశారని వివరించారు. 105 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం హాజరు శాతం 92.08గా నమోదైందన్నారు.పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించామని వివరి ంచారు. జిల్లా అధికారులు, కేంద్రాధిపతులు, ఇన్విజిలేటర్లు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పరీక్షను ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు శ్రీనివాసులు వెల్లడించారు.

# పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్




**హైదరాబాద్, మే 13:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు.ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. దీమీ 74,75 తో పాటు సెక్షన్ 5 (ఐ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఐ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. (గురువారం) ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది.

# మధ్యవర్తినంటే కుదరదు - సేవాలోపం జరిగినందుకు రీఫండ్ చెల్లించండి

**హైదరాబాద్ :** ట్రావెల్ సంస్థలు మధ్యవర్తులమని చెప్పి తప్పించుకోవడం కుదరదని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో పూర్తి బాధ్యత వారిపై ఉంటుందని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్?-3 స్పష్టం చేసింది. రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్రయాణికుల హక్కులకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో తెలియజేయాల్సినటువంటి బాధ్యత వారిపైనా ఉంటుందని పేర్కొంటూ బేగంపేటలోని ఎయిర్ ట్రావెల్ ఎంటర్ ప్రైజెస్ ఇండియా లిమిటెడ్‌కు జరిమానా విధించింది. సదరు వినియోగదారుడికి రూ.1,02,616 రీఫండ్ చేయడంతో పాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని వినియోగదారుల కమిషన్ ఆదేశించింది.అసలేం జరిగిందంటే : హైదరాబాద్ నగరంలోని దోమలగూడకు చెందిన సీహెచ్ అంబికాదేవి 2020 మార్చి 19వ తేదీన హైదరాబాద్ నుంచి సెయింట్‌లూయిస్‌కు బ్రిటిష్ ఎయిర్‌వేస్‌లో వెళ్లేందుకు ఎయిర్ ట్రావెల్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా టిక్కెట్?ను కొనుగోలు చేశారు. ఎయిర్‌పోర్టుకు సకాలంలో



చేరుకున్నప్పటికీ బ్రిటిష్ ఎయిర్‌వేస్ చెక్ ఇన్ కౌంటర్ వద్ద బోర్డింగ్‌కు నిరాకరించారు. అందుకు వారు ఎలాంటి కారణాలు చెప్పలేదు. తర్వాత కరోనా కారణంగా ప్రయాణం సాధ్యపడలేదు.దీంతో మళ్లీ 2022లో కొత్తగా టిక్కెట్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. గత టికెట్ రీఫండ్, రీవాలిడేషన్?కు సంబంధించిన వివరాలు అడిగితే సదరు ఎయిర్‌ట్రావెల్ సంస్థ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో అంబికాదేవి 2025లో కన్స్యూమర్ కమిషన్?ను ఆశ్రయించారు. రాతపూర్వక వివరణ అందించిన ఎయిర్‌ట్రావెల్ సంస్థ తాము కేవలం మధ్యవర్తులం మాత్రమేనని, ఎయిర్‌లైన్స్ తీసుకునే నిర్ణయాలపై తమకు నియంత్రణ లేదని వాదించింది.కేసు పూర్వాపరాలు పరిశీలించిన వినియోగదారుల కమిషన్ ఎయిర్ ట్రావెల్ సంస్థ టికెట్ బుక్ చేయడంలో భాగస్వామి అయినందువల్ల, రీఫండ్ పాలసీ, వాలిడిటీ, ప్యాసింజర్ హక్కుల గురించి సకాలంలో సమాచారం అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొంది. సమాచారంవాలిడిటీ, ప్యాసింజర్ హక్కుల గురించి ఇవ్వకపోవడం, రీఫండ్ విషయంలో నిర్లక్ష్యం చేయడం సేవాలోపమని స్పష్టం చేస్తూ ప్రస్తుత తీర్పు వెలువరించింది. వినియోగదారుడికి రూ.రూ.1,02,616 రీఫండ్ చేయడంతోపాటు రూ.25 వేల పరిహారం, రూ.10 వేల కేసు ఖర్చులను చెల్లించాలని తీర్పు వెలువరించింది. గిఫ్ట్ డెలివరీలో జాప్యం - జరిమానా విధించిన కమిషన్ : మరో ఘటనలో వివాహ వార్షికోత్సవం కోసం ఆర్డర్ చేసిన గిఫ్టును సకాలంలో డెలివరీ చేయకుండా కస్టమర్‌ను ఇబ్బంది పెట్టిన కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ దుకాణానికి హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 జరిమానా విధించింది. రూ.2 వేలు రీఫండ్ చేయడంతో పాటు మానసిక వేదన, అసౌకర్యానికి గాను రూ.5 వేల పరిహారం, రూ.2 వేల లిటిగేషన్ ఖర్చులు చెల్లించాలని గిఫ్ట్స్? దుకాణ యజమానిని ఆదేశించింది. చాంద్రాయణగుట్ట పూల్‌బాగ్‌కు చెందిన మహ్మద్ ఉస్మాన్ 2024 డిసెంబర్ 24వ తేదీన తన 10వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భార్యకు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇద్దామని అబిడ్స్‌లోని కమల్ వాచ్ అండ్ గిఫ్ట్స్ షాప్‌నకు వెళ్లి 'బిగ్ హాఫ్ మూన్ ఫొటోఫ్రేమ్ (పర్సనలైజ్డ్ క్రిస్టల్ గిఫ్ట్)'ను కొనుగోలు చేశారు.

# హుస్సేన్ సాగర్ కాలుష్యం పాలకుల నిర్లక్ష్యమే

**అశాస్త్రీయ పద్ధతుల వలన ప్రజా ఆరోగ్యగండం, ప్రజా ధనం దుర్వినియోగం, పర్యావరణ సమతుల్యతపై ఒక సమగ్ర విశ్లేషణ.**
**హుస్సేన్ సాగర్: అశాస్త్రీయ విధానాలు ఆరోగ్యం, ఆర్థిక, పర్యావరణంపై పెను ప్రభావం.**
**కళ్ళముందే కనుమరుగవుతున్న ఒకప్పటి మంచినీటి తటాకం. - హుస్సేన్ సాగర్ ప్రభుత్వాల డైవర్షన్ పాలిటిక్స్**

## ప్రజా ధనం సాగర్ పాలేనా?

## “మూలాన్ని శుద్ధి చేస్తేనే సరస్సు శుభ్రం అవుతుంది; బాధ్యతను పంచుకుంటేనే భవిష్యత్తు సురక్షితం.”

## - రవిబాబు పిట్టల, పర్యావరణవేత్త.



**హైదరాబాద్, మే 13 (నిజాయితి):**
హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ ఒకప్పుడు తాగునీటి అవసరాలను తీర్చిన అద్భుతమైన జలాశయం. ఒకప్పుడు తాగునీటి మూలం, పర్యాటక ఆకర్షణ. కానీ నేడు అది నగర కాలుష్యానికి ప్రతీకగా మారింది. అది కుకట్‌పల్లి నుంచి వచ్చే గ్రే వాటర్, జీడిమెట్ల నుంచి వచ్చే విషపూరిత బ్లాక్ వాటర్ కు నిలయంగా మారింది. వచ్చే గృహ మురుగు నీరు, పరిశ్రమల నుంచి వచ్చే రసాయన వ్యర్థాలు కలిసిపడి సరస్సును తీవ్రమైన ప్రమాద స్థితిలోకి నెట్టాయి. దశాబ్దాలుగా పాలకులు మారుతున్నా, వేల కోట్లు ఖర్చు చేస్తున్నా సరస్సు స్థితి మాత్రం మారలేదు. ఈ పరిస్థితి వెనుక ఉన్న పాలనాపరమైన లోపాలు, కమిషన్ల కక్కుర్తి మరియు ప్రజా ధనం వృథా చేయడమే. ఈ సమస్య కేవలం పర్యావరణ సమస్య కాదుఇది పాలన, బాధ్యత, ప్రజా ధనం వినియోగంపై పెద్ద ప్రశ్నను లేవనెత్తుతోంది.

### మురుగు కాలుష్య కోరల్లో కాసుల వేట:

హుస్సేన్ సాగర్ శుద్ధి పేరుతో ఇప్పటివరకు వివిధ ప్రభుత్వాలు వందల కోట్లు ఖర్చు చేశాయి. ఇంటర్సెప్టర్ డ్రెయిన్లు, డైవర్షన్ పైప్‌లైన్లు నిర్మించినట్లు రికార్డుల్లో చూపిస్తున్నా, క్షేత్రస్థాయిలో నాళాల ప్రవాహం ఇంకా సరస్సులోకి వస్తూనే ఉంది. శాశ్వత పరిష్కారం చూపే ‘సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్‘ (ఎస్టీపీ) సామర్థ్యం పెంచడం కంటే, పదే పదే తవ్వకాలు, పైప్‌లైన్ల మార్పు వంటి తాత్కాలిక పనులకే మొగ్గు చూపుతున్నారు. హుస్సేన్ సాగర్ ప్రక్షాళన ప్రాజెక్టుల వైఫల్యాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషిస్తే, ఇది కేవలం నిధుల కొరత వల్ల కాకుండా, ప్రాధాన్యతలలో లోపం మరియు సాంకేతిక నిర్వహణ వైఫల్యం వల్ల జరుగుతున్న “వ్యవస్థీకృత పర్యావరణ విధ్వంసం“ అని అర్థమవుతుంది. శాస్త్రీయంగా ఒక సరస్సు శుద్ధి కావాలంటే దానిలోకి వచ్చే ‘ఆర్గానిక్ లోడ్‘ (బయాలాజికల్ ఆక్సిజన్ డిమాండ్-బి.ఓ.డి) మరియు ‘కెమికల్ లోడ్‘ (సి.ఓ.డి) పూర్తిగా నియంత్రించబడాలి. ప్రభుత్వం చేపట్టిన 50 కోట్ల డైవర్షన్ ప్రాజెక్టు కేవలం పైపై మెరుగులకే పరిమితమై, నాళాల గుండా వచ్చే గ్రే వాటర్ మరియు విషపూరిత బ్లాక్ వాటర్ మిశ్రమాన్ని శాశ్వతంగా అడ్డుకోవడంలో విఫలమైంది. డేటా ప్రకారం, నగరంలోని వర్షపు నీటి కాలువలు (స్టోర్మ్ వాటర్ డ్రైన్స్) మరియు మురుగు నీటి కాలువలు (సీవర్ లైన్స్) వేరు చేయబడకపోవడం వల్ల, వర్షాకాలంలో డైవర్షన్ వ్యవస్థలు మొరాయించి టన్నుల కొద్దీ అవక్షేపాలు (సేడిమెంట్స్) సరస్సు అడుగుభాగాన పేరుకుపోతున్నాయి. దీనివల్ల సరస్సులో ‘యూట్రోఫికేషన్‘ (యూట్రోఫీకేషన్) ప్రక్రియ వేగవంతమై, ఆక్సిజన్ స్థాయిలు పడిపోయి జలచరాలు మరణిస్తున్నాయి. శాశ్వత ప్రాతిపదికన హై-కెపాసిటీ ఎస్.టీ.పి‘స్ నిర్మించి, ఇండస్ట్రియల్ ఎఫ్లుయెంట్స్‌ను (సి.ఈ.టీ.పి‘స్ ద్వారా) మూలాల్లోనే శుద్ధి చేయకుండా, కేవలం తాత్కాలిక తవ్వకాలు మరియు పైప్‌లైన్ల మార్పులకే పరిమితం కావడం వెనుక ఆర్థిక ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫలితంగా, సరస్సు యొక్క ‘సెల్ఫ్-ప్యూరిఫికేషన్‘ సామర్థ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రజల పన్నుల డబ్బు పర్యావరణ పునరుద్ధరణకు కాకుండా కాంట్రాక్టర్ల జేబుల్లోకి, కమిషన్ల రూపంలో రాజకీయ గొడుగు కిందకి చేరుతోంది, ఇది నగర పర్యావరణ సమతుల్యతకు పెద్ద గొడ్డలిపెట్టుగా మారింది. దీని వెనుక కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, రాజకీయ నాయకుల కమిషన్ల హస్తం ఉందనేది బహిరంగ రహస్యం.

### కుకట్‌పల్లి, జీడిమెట్ల సాగర్ కాలుష్యానికి రాజమార్గం:

గృహాల నుంచి వచ్చే మురికినీరు (గ్రే వాటర్), పరిశ్రమల నుంచి వచ్చే రసాయన వ్యర్థాలు (బ్లాక్ వాటర్) కలిసి హుస్సేన్ సాగర్‌ను ఒక విషపూరిత కుంటగా మార్చాయి. గృహ మురుగు (గ్రే వాటర్) కుకట్‌పల్లి ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీటిలో డిటర్జెంట్లు, ఫాస్ఫేట్లు, సేంద్రియ వ్యర్థాలు అధికంగా ఉంటాయి. ఇవి సరస్సులోకి చేరితే నీటిలో పోషకాలు పెరిగి అల్గీ (పాకుడు) అధికంగా పెరుగుతుంది. పరిశ్రమల వ్యర్థాలు (బ్లాక్ వాటర్) జీడిమెట్ల పరిశ్రమల నుంచి వచ్చే నీటిలో విషపూరిత రసాయనాలు, భార లోహాలు ఉంటాయి. ఇవి నీటిని మాత్రమే కాదు, మట్టిని, జీవరాశిని కూడా దీర్ఘకాలికంగా ప్రభావితం చేస్తాయి. పరిశ్రమల దౌర్జన్యంగా జీడిమెట్ల వంటి పారిశ్రామిక ప్రాంతాల నుంచి వచ్చే భార లోహాలు (హెవీ మెటల్స్) నేరుగా సరస్సులోకి చేరుతున్నాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. కుకట్‌పల్లి మరియు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడే వ్యర్థాల ప్రవాహం హుస్సేన్ సాగర్ పాలిట మృత్యుపాశంగా మారింది, ఇది కేవలం పర్యావరణ వైఫల్యం మాత్రమే కాక, ప్రభుత్వ యంత్రాంగం యొక్క పర్యవేక్షణా లోపాన్ని ఎత్తిచూపుతోంది. గృహ వినియోగం ద్వారా వచ్చే మురుగు నీరు (గ్రే వాటర్) లో ఉండే ఫాస్ఫేట్లు, డిటర్జెంట్లు ఒకవైపు సరస్సులో గుర్రపుడెక్క మరియు ఆల్గీ పెరుగుదలకు కారణమవుతుంటే, జీడిమెట్ల వంటి ప్రాంతాల నుంచి వచ్చే అత్యంత ప్రమాదకరమైన పరిశ్రమల నీటివ్యర్థాలు (బ్లాక్ వాటర్) లోని భార లోహాలు (క్రోమియం, లెడ్, మెర్క్యూరీ, అర్సెనిక్, ఆంటీమోనీ వంటి హెవీ మెటల్స్) సరస్సు గర్భాన్ని విషతుల్యం చేస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి (పి.సి.బి) నిబంధనలు క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడంతో, పరిశ్రమలు తమ బాధ్యతను విస్మరించి విష వ్యర్థాలను నేరుగా నాళాల్లోకి వదులుతున్నాయి. ఈ అరాచకాన్ని అడ్డుకోవాల్సిన ప్రభుత్వం, కాలుష్య కారకులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, సామాన్య ప్రజల పన్నుల డబ్బుతో కోట్లాది రూపాయల వ్యయంతో శుద్ధి ప్రాజెక్టులు చేపట్టడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్టగా కనిపిస్తోంది. ఇది “కాలుష్యం చేసిన వాడే పరిహారం చెల్లించాలి“ (పొల్యూటర్ పేస్ ప్రిన్సిపుల్) అనే అంతర్జాతీయ పర్యావరణ సూత్రానికి విరుద్ధంగా ఉండటమే కాకుండా, పారిశ్రామికవేత్తల లాభాల కోసం సామాన్యుల ఆరోగ్యాన్ని, ప్రజా ధనాన్ని బలిపెడుతున్న వైనాన్ని స్పష్టం చేస్తోంది. ప్రభుత్వ వైఫల్యం: పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను నియంత్రించలేక, ప్రజల పన్నుల డబ్బుతో వాటిని శుద్ధి చేస్తామనడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ట.

### డైవర్షన్ ప్రాజెక్టులు: పరిష్కారమా? కంటితుడుపా?

హుస్సేన్ సాగర్ ప్రక్షాళన కోసం చేపడుతున్న డైవర్షన్ ప్రాజెక్టులు శాశ్వత



పరిష్కారాన్ని చూపలేకపోవడమే కాకుండా, కేవలం కాలుష్యాన్ని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించే “మురికి బదిలీ“ (పొల్యూషన్ షిఫ్టింగ్) ప్రక్రియగా మారాయి. కాలుష్యాన్ని మూలాల్లో (సోర్స్) అరికట్టకుండా, కేవలం నీటిని ఒక చోటు నుండి మరోచోటుకి మళ్లించడం (డైవర్షన్) వల్ల సమస్య పరిష్కారం కాదు. కాలుష్యాన్ని దాని మూలాల్లోనే (సోర్స్) అరికట్టకుండా, కేవలం పైప్‌లైన్ల ద్వారా నీటిని మళ్లించడం వల్ల హుస్సేన్ సాగర్ కొంతమేర ఉపశమనం పొందుతున్నట్లు కనిపించినా, ఆ విషపూరిత వ్యర్థాలు చివరికి మూసీ నదిలో చేరి అక్కడ పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్నాయి. ఇది పర్యావరణ సమతుల్యతను దెబ్బతీయడమే కాకుండా, ఒక ప్రాంతంలోని సమస్యను మరొక ప్రాంతంపైకి రుద్దడమే అవుతుంది. ఇక సాంకేతిక వైఫల్యాల విషయానికొస్తే, వేల కోట్లు వెచ్చించి నిర్మించిన ఈ డైవర్షన్ వ్యవస్థలు వర్షాకాలంలో తలెత్తే భారీ ప్రవాహాన్ని తట్టుకోలేక పూర్తిగా మొరాయిస్తున్నాయి, దీనివల్ల వరద నీటితో కలిసిన మురుగు నీరు తిరిగి సరస్సులోనే చేరుతోంది. ఈ అశాస్త్రీయ విధానాల వల్ల అటు ప్రజా ధనం వృథా అవ్వడమే కాకుండా, ఖరీదైన మౌలిక సదుపాయాలు నిరుపయోగంగా మారుతున్నాయి. శాశ్వతమైన ‘సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్‘ (ఎస్.టీ.పీ‘స్) మరియు ‘ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్స్‘ (ఈ.టీ.పీ‘స్) ద్వారా నీటిని శుద్ధి చేయకుండా, కేవలం మళ్లింపు చర్యలకే పరిమితం కావడం పాలకుల కంటితుడుపు చర్యలను మరియు నిధుల దుర్వినియోగాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. వర్షాకాలంలో ఈ డైవర్షన్ వ్యవస్థలు పూర్తిగా విఫలమవుతున్నాయి. మురికి బదిలీ ప్రాసెస్ ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి మళ్లించిన మురికినీరు చివరికి మూసీ నదిలోకో లేదా ఇతర ప్రాంతాలకో చేరుతోంది. అంటే నగరం ఒక చోట శుభ్రంగా కనిపిస్తూ, మరోచోట విషపూరితం అవుతోంది. వరద నీరు, మురికినీరు కలిసి మళ్ళీ సరస్సులోకి చేరుతున్నాయి. అంటే వేల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన పైప్‌లైన్లు వర్షం వస్తే నిరుపయోగం అవుతున్నాయి. వర్షాకాలంలో వ్యవస్థలు విఫలానికి ముఖ్యంగా అక్రమ కనెక్షన్లు, తక్కువ సామర్థ్యం గల శుద్ధి కేంద్రాలు, మురుగు నీరు మరో ప్రాంతానికి మాత్రమే మార్పిడి చేయడం. అంటే సమస్య పరిష్కారం కాకుండా, ఒక చోటు నుంచి మరో చోటుకు తరలింపు మాత్రమే.

### ప్రజల ఆరోగ్యంతో, పర్యావరణ సమతుల్యంతో ఆటలా?

హుస్సేన్ సాగర్ కాలుష్యం వల్ల ఆ కాలుష్యం ప్రభావాలు మన ఆరోగ్యంపై పెను ప్రమాదాన్ని చూపిస్తోంది. చుట్టుపక్కల ప్రజలకు శ్వాసకోశ, చర్మ సమస్యలు, దుర్వాసన, విష వాయువులు (మీథేన్, హైడ్రోజన్ సల్ఫైడ్), అలాగే చేపల మరణాలు, జీవ వైవిధ్యం నాశనం, నీటి నాణ్యత పూర్తిగా క్షీణత ఇది కేవలం సరస్సు సమస్య కాదునగర ఆరోగ్యానికి ముప్పు. కాలుష్యం వల్ల విడుదలయ్యే దుర్వాసన, మీథేన్ వాయువులు చుట్టుపక్కల నివసించే లక్షలాది మంది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా జీవవైవిధ్యం నాశనం అవుతూ ఒకప్పుడు చేపలు, పక్షులతో కళకళలాడిన సరస్సు, ఇప్పుడు కేవలం పాకుడు (ఆల్గే) మరియు గుర్రపుడెక్కతో నిండిపోయింది. ఇది పర్యావరణ విధ్వంసమే.
హుస్సేన్ సాగర్ కాలుష్యం కేవలం పర్యావరణ సమస్యగానే కాకుండా, లక్షలాది మంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా రూపాంతరం చెందింది. సరస్సులో పేరుకుపోయిన కుళ్ళిన సేంద్రియ వ్యర్థాలు మరియు రసాయన చర్యల వల్ల వెలువడే మీథేన్, హైడ్రోజన్ సల్ఫైడ్ వంటి వాయువులు చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే ప్రజలలో శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో వెలువడే భరించలేని దుర్వాసన నగర జీవన ప్రమాణాలను దెబ్బతీస్తోంది. మరోవైపు, ఈ కాలుష్యం వల్ల సరస్సులోని జీవవైవిధ్యం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది; ఒకప్పుడు స్వచ్ఛమైన నీటిలో జీవించిన చేపలు, ఇతర జలచరాలు అంతరించిపోయి, వాటి స్థానంలో విషపూరితమైన ‘అల్గల్ బ్లూమ్స్‘ (ఆల్గేల్ బ్లమ్స్) మరియు గుర్రపుడెక్క రాజ్యమేలుతున్నాయి. ఈ గుర్రపుడెక్క నీటిలోని ఆక్సిజన్ స్థాయిని (డిస్సల్వడ్ ఆక్సిజన్) పూర్తిగా



తగ్గించివేసి, సరస్సును ఒక ‘డెడ్ జోన్‘గా మార్చివేసింది. ఇది కేవలం పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు, ప్రకృతి ప్రసాదించిన ఒక గొప్ప వనరును అశాస్త్రీయ విధానాలు మరియు పాలకుల నిర్లక్ష్యంతో ఒక విషపు కుంటగా మార్చిన మానవ నిర్మిత విపత్తు.

### ప్రజా ధనం వినియోగం పారదర్శకత ఎక్కడ?

పలు ప్రాజెక్టులపై భారీగా ఖర్చు జరిగినా, ఫలితాలు మాత్రం స్పష్టంగా కనిపించడం లేదు. అసంపూర్తి పనులు, పర్యవేక్షణ లోపం, నిర్వహణ (మైంటెనెన్సు) నిర్లక్ష్యాన్ని నీలాదీస్తూ “ఖర్చు ఎంత? ఫలితం ఎంత?” అని ప్రజలు అడగాల్సిన ప్రశ్న. అయితే పరిశ్రమల నియంత్రణ ఎందుకు కఠినంగా లేదు అనే కొనాలో ఆలోచిస్తే... పరిశ్రమలు తప్పనిసరిగా తమ వ్యర్థాలను శుద్ధి చేసి విడుదల చేయాలి కానీ, అమలు లోపం వల్ల జరగడంలేదు, నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితం అయిపోతున్నాయి, ముఖ్యంగా పాలన అధికారుల, నాయకుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది, అలాగే చట్టాల, శిక్షలు అమలు లో బలహీనత లోపాలు కూడా దీనికి ప్రధాన కారణాలు. దీని వల్ల సరస్సు విషపూరితమవుతోంది. తద్వారా పర్యావరణ నష్టంతో తిరిగి పొందలేని దెబ్బతో సరస్సు జీవ వైవిధ్యం తగ్గిపోవతోంది. సగరలోని పక్షులు, చేపలు తగ్గిపోవడం, నీటి సహజ శుద్ధి సామర్థ్యం నాశనం అవడం, తద్వారా ఇది ఒక ఎకోసిస్టమ్ కూలిపోవడం మనం చూస్తున్న వాస్తవం నిజం.

### వ్యవస్థ మారాలి - జవాబుదారీతనం పెరగాలి:

ప్రజా ధనం వృథా కాకూడదంటే కేవలం ప్రాజెక్టులు కట్టడం కాదు, అవి ఎంతవరకు ఫలితానిచ్చాయో ‘సోషల్ ఆడిట్‘ జరగాలి. రియల్-టైమ్ మానిటరింగ్ ప్రాసెస్ నిర్వహిస్తూ నాళాల్లో కలిసే విష వ్యర్థాలను పర్యవేక్షించడానికి ఆన్‌లైన్ సెన్సార్లు ఏర్పాటు చేయాలి. నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమల లైసెన్సులు రద్దు చేయాలి. హుస్సేన్ సాగర్ పునరుద్ధరణ దిశగా అడుగులు పడాలంటే కేవలం ఇంజనీరింగ్ ప్రాజెక్టులు సరిపోవు; వ్యవస్థలో సమూల మార్పు మరియు పాలకులలో జవాబుదారీతనం అత్యవసరం. ప్రజా ధనం వృథా కాకుండా ఉండాలంటే ప్రతి పైసా ఖర్చుపై ‘సోషల్ ఆడిట్‘ నిర్వహించి, ప్రాజెక్టుల ఫలితాలను ప్రజల ముందుంచాలి. సాంకేతికతను వినియోగించుకుని నాళాల్లో ప్రవహించే విష వ్యర్థాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ‘రియల్-టైమ్ ఆన్‌లైన్ సెన్సార్లను‘ ఏర్పాటు చేయడమే కాకుండా, నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమల పట్ల కఠినంగా వ్యవహరించి వాటి లైసెన్సులను రద్దు చేసే తెగువను ప్రభుత్వం చూపాలి. పర్యావరణ పరిరక్షణను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకో లేదా నిధులు దండుకునే మార్గంగానో చూడకుండా, అది ఒక నైతిక బాధ్యతగా భావించినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుంది. ముగింపుగా చెప్పాలంటే, హుస్సేన్ సాగర్ సమస్య కేవలం ఒక సాంకేతిక వైఫల్యం కాదు, ఇది పాలకుల చిత్తశుద్ధికి సంబంధించిన పరీక్ష. ప్రభుత్వాలు కమిషన్ల కక్కుర్తిని వీడి, శాశ్వతమైన క్షేత్రస్థాయి పరిష్కారాల వైపు అడుగులు వేయాలి. పౌరులుగా మనం కూడా మన పన్నుల డబ్బు దోపిడీకి గురికాకుండా ప్రశ్నించినప్పుడే, మన భావితరాలకు ఒక చారిత్రక వారసత్వాన్ని ఆరోగ్యకరమైన రూపంలో అందించగలుగుతాం; లేదంటే ఆ చారిత్రక సంపద ఒక విషపూరిత స్మృతిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. హుస్సేన్ సాగర్ కాలుష్యం అనేది కేవలం ఇంజనీరింగ్ సమస్య కాదు, అది ఒక రాజకీయ మరియు నైతిక సమస్య. ప్రభుత్వాలు ఇప్పటికైనా ‘కమిషన్ల‘ మోజులో పడకుండా, శాశ్వతమైన ‘రూట్ లెవల్‘ పరిష్కారాల వైపు అడుగులు వేయాలి. లేదంటే రేపటి తరం ఒక చారిత్రక సరస్సును కాకుండా, ఒక విషపూరిత మురికిగుంటను మాత్రమే చూస్తుంది. ప్రజలు కూడా తమ పన్నుల డబ్బు ఎక్కడ ఖర్చు అవుతుందో ప్రశ్నించినప్పుడే ఈ ‘దోపిడీ‘ ప్రాజెక్టులకు అడ్డుకట్ట పడుతుంది.

### పరిష్కార మార్గాలు ఇప్పుడు చేయాల్సినవి:

హుస్సేన్ సాగర్ పునరుద్ధరణ కేవలం ఒక కలగా మిగిలిపోకూడదంటే, పర్యావరణ హితమైన శాస్త్రీయ పరిష్కారాలను మరియు పటిష్టమైన పర్యవేక్షణా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలి. దీనికి ప్రధానంగా “మూలంలోనే నియంత్రణ“ (సోర్స్ కంట్రోల్ ) సూత్రాన్ని పాటిస్తూ, గృహాల నుంచి వచ్చే మురుగునీటిని 100% శుద్ధి చేయడంతో పాటు, విషపూరిత రసాయనాలను వదిలే పరిశ్రమలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అత్యాధునిక ‘రియల్-టైమ్ మానిటరింగ్ సెన్సార్లను‘ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ ద్వారా కాలుష్య డేటాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంచడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. ఇప్పటికే ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను అప్‌గ్రేడ్ చేస్తూనే, పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త ప్లాంట్లను నిర్మించాలి. కేవలం యంత్రాలపైనే ఆధారపడకుండా, సరస్సులోకి నీరు చేరే మార్గాల్లో సహజసిద్ధమైన వెట్‌లాండ్స్ మరియు నీటిపై తేలే ఫ్లోటింగ్ ప్లాంట్ బెడ్స్ (ఫ్లోటింగ్ ఇస్లాండ్స్) వంటి ‘నేచర్-బేస్డ్ సొల్యూషన్స్‘ ద్వారా నీటిలోని నైట్రోజన్, ఫాస్ఫరస్ వంటి పోషకాలను సహజంగా తొలగించవచ్చు.
చివరగా, ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా, ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ ప్రణాళికా విజయవంతం కాదు; నాళాల్లో ఘన వ్యర్థాలు మరియు ప్లాస్టిక్ వేయకుండా పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పర్యావరణ స్పృహతో కూడిన ఇటువంటి సమగ్ర విధానం మాత్రమే హుస్సేన్ సాగర్‌కు మళ్ళీ పూర్వ వైభవాన్ని తీసుకురాగలదు.

### హుస్సేన్ సాగర్ పునరుద్ధరణ సామాజిక బాధ్యత:

హుస్సేన్ సాగర్ పునరుద్ధరణ అనేది కేవలం ఒక సరస్సు ప్రక్షాళన సమస్య మాత్రమే కాదు, అది మన పర్యావరణ స్పృహను మరియు సామాజిక బాధ్యతను పరీక్షించే ఒక గీటురాయి. ప్రకృతిని కాపాడుకోవడం అంటే



మనల్ని మనం, మన భవిష్యత్ తరాలను కాపాడుకోవడమే అనే సత్యాన్ని మనం గుర్తించాలి. పాలనలో జవాబుదారీతనం మరియు పారదర్శకత లేనిదే పర్యావరణ పరిరక్షణ కేవలం కాగితాలకే పరిమితమవుతుంది. ప్రతి ప్రాజెక్టుపై ‘సోషల్ ఆడిట్‘ నిర్వహించడం ద్వారా ప్రజా ధనం వినియోగంలో అవినీతిని అరికట్టవచ్చు మరియు క్షేత్రస్థాయిలో వచ్చిన మార్పులపై బహిరంగ నివేదికలు (పబ్లిక్ రిపోర్ట్స్) విడుదల చేయడం వల్ల ప్రభుత్వ పనితీరు ప్రజలకు స్పష్టంగా తెలుస్తుంది. పర్యావరణ నియమాలను ఉల్లంఘించినా లేదా ప్రాజెక్టుల అమలులో అలసత్వం ప్రదర్శించినా, సంబంధిత అధికారులపై మరియు కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకునే పటిష్టమైన వ్యవస్థ ఉండాలి. పాలకుల చిత్తశుద్ధి మరియు ప్రజల నిరంతర పర్యవేక్షణ తోడైనప్పుడే హుస్సేన్ సాగర్ వంటి సహజ సంపదలను మనం కాపాడుకోగలము. ప్రభుత్వాలు చేపట్టే ప్రాజెక్టులలో పారదర్శకత లేనప్పుడు, నిధులు వృథా అవుతున్నప్పుడు పౌరులుగా మనం ప్రశ్నించినప్పుడే వ్యవస్థలో నిజమైన మార్పు మొదలవుతుంది. హుస్సేన్ సాగర్ పునరుద్ధరణకు కేవలం సంప్రదాయ పద్ధతులు సరిపోవు; శాస్త్రీయమైన మరియు పటిష్టమైన పాలనాపరమైన వ్యూహం అవసరం. ప్రధానంగా ప్రతి నాళాను అరికట్టి, స్థానిక స్థాయిలో డీసెంట్రలైజ్డ్ ఎస్.టీ.పి‘స్ (డి.ఈ.డబ్ల్యూ.ఏ.టీ.ఎస్) ద్వారా శుద్ధి చేయడంతో పాటు, ప్లాంట్లలో నైట్రోజన్ మరియు ఫాస్ఫరస్ తొలగించే టెర్షియరీ ట్రీట్మెంట్ విధానాలను అమలు చేయాలి. పరిశ్రమల విషయంలో ‘రియల్-టైమ్ మానిటరింగ్‘ చేస్తూ, ఉల్లంఘనలకు పాల్పడే వారి లైసెన్సులు రద్దు చేసేంత కఠినంగా వ్యవహరించాలి. యాంత్రిక శుద్ధితో పాటు కన్‌స్ట్రక్టెడ్ వెట్‌లాండ్స్ మరియు లిటోరల్ జోన్ల పునరుద్ధరణ వంటి ప్రకృతి ఆధారిత పరిష్కారాలు సరస్సు యొక్క స్వయం-శుద్ధి శక్తిని పెంచుతాయి. వీటన్నింటికీ మించి, ఒకే కమాండ్ కింద పనిచేసే ఇంటిగ్రేటెడ్ లేక్ బేసిన్ అథారిటీని ఏర్పాటు చేసి, ఖర్చుపై కాకుండా ఫలితాలపై ఆధారపడే బడ్జెటింగ్ (ఔట్కమ్-బేస్డ్ బడ్జెటింగ్) విధానాన్ని తీసుకురావాలి. పబ్లిక్ డ్యాష్‌బోర్డుల ద్వారా డేటాను పారదర్శకంగా ఉంచి, త్రైమాసిక సోషల్ ఆడిట్లు నిర్వహించినప్పుడే వ్యవస్థలో జవాబుదారీతనం పెరిగి, సాగర్ మళ్ళీ జలకళను సంతరించుకుంటుంది. హుస్సేన్ సాగర్ మళ్ళీ స్వచ్ఛమైన జలకళతో సంతరించుకోవాలంటే అది పాలకుల చిత్తశుద్ధి మరియు ప్రజల భాగస్వామ్యంపైనే ఆధారపడి ఉంటుంది. ఇప్పుడే మనం మేల్కొని సరైన చర్యలు తీసుకోకపోతే, రేపటి తరానికి మనం అందించేది కేవలం విషపూరితమైన వ్యర్థాలను మాత్రమే. కాబట్టి, స్వచ్ఛమైన గాలిని, నీటిని అందించే బాధ్యతను మన చేతుల్లోకి తీసుకుని, పర్యావరణ పరిరక్షణను ఒక నిరంతర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలి. ఇప్పుడే చర్య తీసుకుంటేనే రేపటి తరానికి స్వచ్ఛమైన పట్టణాలను, జీవించడానికి యోగ్యత గలిగిన భూమిని నివాస ఆవాసాలను అందించగలం.
హుస్సేన్ సాగర్ పునరుద్ధరణ అనేది కేవలం ఇంజనీరింగ్ ప్రాజెక్టులతో ముగిసేది కాదు; ఇది శాస్త్రీయ దృక్పథం, కఠినమైన చట్ట అమలు, పారదర్శక పాలన మరియు ప్రజా భాగస్వామ్యం మేళవించిన ఒక సమగ్ర ప్రక్రియ అయితేనే సాధ్యమవుతుంది. కేవలం నీటిని ఒక చోటు నుండి మరోచోటుకి మళ్లించే ‘డైవర్షన్‘ పనుల వల్ల కాలుష్యం బదిలీ అవుతుందే తప్ప మూలాల్లో సమస్య పరిష్కారం కాదని గుర్తించాలి. గృహాల నుంచి వచ్చే మురుగునీటిని 100% శుద్ధి చేసే డీసెంట్రలైజ్డ్ ఎస్టీపీ ఏర్పాటు చేయడం, రసాయన వ్యర్థాలను వదిలే పరిశ్రమలను ఆన్‌లైన్ సెన్సార్ల ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ ఉల్లంఘనలకు పాల్పడే వారి లైసెన్సులు రద్దు చేసేలా కఠినంగా వ్యవహరించడం అత్యవసరం. ప్రాజెక్టుల నిధుల వినియోగంపై ‘సోషల్ ఆడిట్‘ నిర్వహించి, పారదర్శకమైన నివేదికలను ప్రజల ముందు ఉంచినప్పుడే ప్రభుత్వ జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రకృతి సిద్ధమైన వెట్‌లాండ్స్ ఏర్పాటుతో పాటు, పౌరులు నాళాల్లో చెత్త వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ఈ చారిత్రక సరస్సు మళ్ళీ జీవం పోసుకుంటుంది; ఎందుకంటే

# పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా రంగసామి ప్రమాణం- ఐదోసారి సీఎంగా బాధ్యతలు



**పాండిచ్చేరి:** కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో ఎన్‌డీఏ ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్‌డీఏ కూటమి లోని ఆల్‌ఇండియా ఎన్‌ఆర్ కాంగ్రెస్ (ఏఐఎ న్‌ఆర్‌సీ) అధినేత ఎన్ రంగసామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. లోక్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ కే కైలాస్‌నాథన్ ఆయనతో ప్రమాణ స్వీ కారం చేయించారు. ఆయనతో పాటు ఇద్దరు మంత్రులు కూడా ప్రమాణం స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఎంపీ మన్సుఖ్ మాండవీయా అధి ష్ఠాన ఇన్‌ఛార్జి నిర్మల్‌కుమార్ సురానా తదిత రులు పాల్గొన్నారు.ఎన్నార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు, బీజేపీ ఎమ్మెల్యే నమశ్శివా యం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే యానాం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్లాడి కృష్ణారావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో ఏఐఎన్‌ఆర్ కాంగ్రెస్ కూటమి 18 స్థానాల్లో విజయం సాధించింది. ఏఐఎన్‌ఆర్ కాంగ్రెస్ 12, బీజేపీ 4, అన్నాడీఎంకే, ఎల్?జేకే చెరో ఒక స్థానంలో గెలుపొందాయి. ఇక డీఎంకే, కాంగ్రెస్ కూటమి 6 సీట్లు, టీవీకే, స్వతంత్రులు చెరో మూడు స్థానాల్లో విజయం సాధించాయి.సింపుల్ లైఫ్‌స్టైల్‌తో రంగసామిపు దుచ్చేరిలోని తిలాస్‌పేట్టైలో 1950 ఆగస్టు 4న జన్మించిన రంగసామి, వాణిజ్యం, న్యాయ శాస్త్రంలో డిగ్రీ చేశారు. కామరాజర్ అనుచరు డు. నటుడు శివాజీ గణేశన్‌కి వీరాభిమాని. ఇక రంగసామి హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సాధారణంగా జీవిస్తుంటారు. అవివా హితుడైన రంగసామి ఆయనది సింపుల్ లైఫ్‌స్టైల్. తరచూ బైక్?పై ప్రయణిస్తుంటారు. కాస్త ఖాళీ దొరికితే టెన్నిస్ ఆడుతూ కనిపిస్తారు. అందరి మధ్యా ఉంటూ క్రికెట్ చూడటం ఆయనకు బాగా ఇష్టం.1990 లో రాజకీయా ల్లోకి ఎంట్రీపుదుచ్చేరి మాజీ మంత్రి పెట్టా పెరు మాళ్‌కు సహాయకు డిగా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిం చారు. అలా 1990 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున తట్టంచావడి నంచి పోటీ చేయడంతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆ ఎన్నికల్లో 989 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 1991, 1996, 2001, 2006 ఎన్నికల్లో అదే స్థానం నుంచి గెలుపొందారు. 1991లో మంత్రిగా, 2001, 2006లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్‌లో అంతర్గత సమస్యల కారణంగా 2008లో పదవికి రాజీనామా చేశారు.ఎక్కువ సార్లు సీఎంగా బాధ్యతలుఇక రంగసామి 2011 ఫిబ్రవరిలో ఆలిండియా ఎన్నార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి, అదే ఏడాది శాసనసభ ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. పార్టీ ప్రారంభించిన 48 రోజులకే ఆయన అధికారంలోకి వచ్చారు. 2011 ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీచేసి రెండుచోట్లా విజయ పతాకం ఎగురవే శారు. 2016 ఎన్నికల్లోనూ గెలిచారు. 2011 నుంచి 2016 వరకు పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2016-2021 మధ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 2021 ఎన్నికల్లో యానాం, తట్టంచావడిలో పోటీచేసి, యానాం లో ఓడిపోయారు. 2021 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఏర్పాటు చేసుకున్న ఎన్నార్ కాంగ్రెస్ విజయం సాధించి నాలుగో సారి సీఎం అయ్యారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రంగసామి రెండు స్థానాల్లో పోటీ చేశారు. తట్టంచావడిలో 4,441 ఓట్ల మెజారిటీతో గెలవగా, మంగళం నియోజకవర్గంలో 7,050 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చరిత్ర సృష్టించారు.అయితే నామినేషన్ దాఖలు చేసేటప్పుడు తనకు రూ.27.99 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు రంగసామి వెల్లడించారు. 12 గ్రాముల బంగారు ఉంగరం, 12 గ్రాముల రెండు కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. తట్టంచావడి మార్కెట్ ప్రాంతంలో రూ.8కోట్ల విలువైన స్థలం, రెండు ఇళ్లు ఉన్నట్లు తెలియజేశారు. ఇవి పూర్వీకుల ఆస్తులు. రూ.28 లక్షల పెట్టుబడులు ఉన్నాయని, వ్యక్తిగతంగా ఒకరికి రూ.30లక్షలు, మరొకరికి రూ.5లక్షలు అప్పు చెల్లించాలని అఫిడవిట్‌లో వెల్లడించారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.. రైతులు, రైల్వేలు, పరిశ్రమలకు భారీ ఊతం



**ఢిల్లీ, మే 13 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం (బుధవారం) ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగుతున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునికీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఖరీఫ్ మద్దతు ధరలకు రూ.2.60 లక్షల కోట్లు..దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరల (మీస్రా) అమలుకు కేంద్ర కేబినెట్ రూ.2,60,000 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా లభించనుంది.పెంచిన ధరలివే .ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయా పంటలకు క్వింటాకు పెంచిన రేట్లు ఇలా ఉన్నాయి.కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి రూ. 37,500 కోట్లు..దేశంలో బొగ్గు వినియోగాన్ని ఆధునికీకరించేందుకు కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు రూ.37,500 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ద్వారా దిగుమతి ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు దేశీయ పరిశ్రమలకు మద్దతు లభించనుంది.సెమీ హైస్పీడ్ రైల్వేలైన్‌కు గ్రీన్ సిగ్నల్..గుజరాత్‌లో సర్కేజ్ - ధోలేరా మధ్య సెమీ హైస్పీడ్ డబుల్ రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ.20,065 కోట్ల వ్యయాన్ని కేటాయించింది. రైల్వే కనెక్టివిటీ మెరుగుపడి పారిశ్రామిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆధునికీకరణ.. మహా రాష్ట్రలోని నాగపూర్ విమానాశ్రయాన్ని ఆధునికీకరించేందుకు కేంద్ర కేబినెట్ ఆమో దం తెలిపింది.

# నీట్ పేపర్ లీక్ కేసు.. మహిళను అదుపులోకి తీసుకున్న సీబీఐ




**మహారాష్ట్ర:** నీట్ యూజీ-2026 పేపర్ లీక్ కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు దూకుడు పెంచారు. పేపర్ లీక్ ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు వరుసగా పలువురిని అదుపులోకి తీసుకుంటున్నారు. (బుధవారం) ఉదయం రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, దినేశ్‌ను అదుపులోకి తీసుకోగా.. తాజాగా పుణెకు చెందిన ఓ మహిళను విచారణ నిమిత్తం తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఈ కేసుతో సదరు మహిళకు సంబంధం ఉందని అనుమానించిన పుణె పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని సీబీఐకి అప్పగించారు. నింది తురాలిని బిబ్వేవాడి ప్రాంతంలో అరెస్టు చేసినట్లు పుణె పోలీస్ కమిషనర్ అమితేష్ కుమార్ తెలిపారు. తాము విచారించిన అనంతరం సీబీఐ అధికారులకు అప్పగించామని చెప్పారు. అయితే, ఈ కేసులో ఆమె కచ్చితమైన పాత్రను వివరించేందుకు కమిషనర్ నిరాకరించారు. కాగా, అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 3వ తేదీన పరీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో విద్యార్థులు నీట్ పరీక్ష రాశారు.ఈ పరీక్ష రాసేందుకు 23 లక్షల మంది నమోదు చేసుకోగా, 96.92 శాతం మంది హాజరయ్యారు. పరీక్ష రద్దు కావ డంతో 23 లక్షల మంది విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. పేపర్ లీక్ ఘటనపై పలు విద్యార్థి సంఘాలు మండి ఆందోళనకు దిగుతున్నాయి. విద్యా ర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# హిందూయిజం ఒక జీవన విధానం- విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం తప్పనిసరేం కాదు



**న్యూ ఢిల్లీ :**హిందూయిజం అనేది జీవన విధానమని, విశ్వాసాన్ని నిరూపించుకోవడానికి గుడికి వెళ్లడం లేదా పూజలు చేయడం తప్పని సరేం కాదని తొమ్మిది మంది న్యాయమూర్తుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. హిందూయిజంపై విశ్వాసాన్ని నిరూపించు కోవడానికి ఇంట్లో ఒక దీపాన్ని వెలిగించుకున్నా సరిపోతుందని తేల్చి చెప్పింది. కేరళలోని శబ రిమల ఆలయం సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళలపై వివక్షకు సంబంధించిన పిటిషన్లతో పాటు దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటించే మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరిపే క్రమంలో బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ధర్మా సనంలో న్యాయమూర్తులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి కూడా ఉన్నారు. శబరిమల ఆలయ ప్రవేశ తీర్పు పునస్సమీక్ష పిటిషన్లపై విచారణశబరిమల ఆలయ ప్రవేశ తీర్పును 2018 సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు ఇచ్చింది. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పును వెలువరిం చింది. 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలను శబరిమల ఆలయం లోకి అనుమతించకపోవడం రాజ్యాంగ విరుద్ధ మని 4:1 మెజారిటీతో ఆనాడు సుప్రీంకోర్టు బెంచ్ తీర్పు ఇచ్చింది. 2018 నాటి ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పునస్సమీక్ష పిటిషన్లపై ప్రస్తుతం సుప్రీంకోర్టులో 9 మంది న్యాయ మూర్తుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరు పుతోంది. దీనిపై తమ వాదనలను కూడా వినా లంటూ పలువురు మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. ఈ విచారణలో భాగంగా 15వ మధ్యంతర పిటిషన్ దాఖలు చేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ వాదనలు వినిపించారు. ఇప్పుడందరూ వేదాలను అంగీ కరిస్తున్నారా? "హిందూ మతం లోని పలు వర్గాల నుంచే సామాజిక న్యాయం కోసం డిమాండ్ వస్తోంది. హిందూయిజాన్ని ఒక మత వర్గంగా నిర్వచి ంచారు. మతం, తత్వశాస్త్రానికి సంబంధించిన అన్ని విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిం చేవాడే హిందువు అని 1966లో తీర్పు ఇచ్చారు. హిందువులందరి అభిప్రాయా లను తీసుకోక ుండానే గతంలో కోర్టులు ఈవిధంగా ఒక నిర్ణయానికి వచ్చాయి. హిందువుల్లో ఎవ్వరూ ఎప్పుడూ అలా చెప్పలేదు. నాకు వేదాల పట్ల అత్యంత గౌరవం, గొప్ప ఆరాధనా భావం ఉన్నాయి. కానీ, నేడు హిందువులుగా వర్గీకరించిన ప్రతి ఒక్కరూ అన్ని ఆధ్యాత్మిక, తాత్విక విషయాల్లో వేదాలను అత్యున్నత ప్రమాణంగా అంగీకరిస్తున్నారు అన్నది వాస్తవమేనా?" అని మధ్యంతర పిటిషన్ దాఖలుచేసిన ఒక పక్షం తరఫున అడ్వకేట్ డాక్టర్ జి. మోహన్ గోపాల్ సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.అందుకే హిందూ మతాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ, "అందుకే హిందూ మతాన్ని ఒక జీవన విధానం అంటారు. ఒక హిందువు హిందువుగా ఉండటానికి తప్పనిసరిగా గుడికి వెళ్లడం గానీ, ఏదైనా ఆచారం పాటించడం గానీ అవసరం లేదు" అని ఆమె పేర్కొన్నారు. "ంగా ఉండాల్సిన అవసరం లేదు. ప్రజలు తమ -రాలేరు" అని జస్టిస్ నాగరత్న తెలిపారు. "ఒక వ్యక్తి హిందూ మత విశ్వాసాన్ని నిరూపిం చుకోవడానికి, గుడిసెలో దీపాన్ని వెలిగిం చుకున్నా సరిపోతుంది" అని సీజేఐ జస్టిస్ సూర్ యకాంత్ ఈసందర్భంగా కీలక వ్యాఖ్య చేశారు.

# బలపరీక్షలో నెగ్గిన విజయ్ టీవీకే సర్కార్‌కు అనుకూలంగా 144 ఓట్లు



**చెన్నై:**తమిళనాడులో నూతనంగా కొలువుదీరిన విజ య్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం విశ్వాస పరీక్ష లో గట్టెక్కింది. విజయ్‌కు అనుకూలంగా 144 ఓట్లు, వ్యతిరేకంగా 22 ఓట్లు వచ్చాయి. పీఎంకే, బీజేపీకి చెందిన మొత్తం ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా నిలిచారు. విజయ్ ప్రభు త్వం బల పరీక్షలో నెగ్గినట్టు స్పీకర్ జీజెఐ ప్రభా కర్ ప్రకటించారు.మే 13వ తేదీలోగా మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఆదేశించిన నేపథ్యంలో బుధవారం 'ఫ్లోర్ టెస్ట్' నిర్వహించారు. విశ్వాస పరీక్షపై తీర్మానాన్ని సీఎం విజయ్ ప్రవేశపెట్టారు. తమిళనాడు అసెంబ్లీ చర్చ సందర్భంగా తొలుత మాట్లాడిన కాంగ్రెస్ సభ్యులు తాము విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న తొలి మూడు నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వాపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. సీఎం విజయ్ ప్రమాణస్వీకారానికి ముందు గవర్నర్ ఆర్లేకర్ పలుమార్లు తిరస్కరించిన తీరుపై సీపీఎం అభ్యంతరం వ్యక్తం చేసింది. తమిళనాడులో గవర్నర్ రూల్‌ను అడ్డు కోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం తమిళనాడు హక్కులను కాలరాస్తోందని సీపీఐ ఆరోపించింది. విజయ్ ఐదేళ్లపాటు కొనసాగాలని వీసీకే అశాభావం వ్యక్తం చేసింది. అయితే ఓఎస్?డీగా వ్యక్తిగత జ్యోతిష్యుడిని విజయ్ నియమించడంపై అభ్యతరం వ్యక్తం చేసింది. విజ్ఞానశాస్త్రానికి సీఎం అధిక ప్రాధా న్యం ఇవ్వాలని సూచించిం ది. ఏఎంఎంకే బహిష్కృత ఎమ్మెల్యే కామరాజు సైతం విజయ్‌కు మద్దతు ఇచ్చారు. ఒక్క ఎమ్మెల్యే ఉన్న డీఎండీకే సైతం విజయ్‌కు మద్దతు తెలిపింది.డీఎంకే వాకౌట్డీఎంకేతో పాటు అన్నాడీఎంకే పళని స్వామి వర్గం వ్యతిరేకించాయి. బలపరీక్షకు ముందుగానే విజయ్, తమిళనాడు ప్రజల విశ్వా సాన్ని కోల్పోయారని డీఎంకే నేత ఉధయనిధి స్టాలిన్ ఆరోపించారు. 65 శాతం తమిళనాడు ఓటర్లు విజయ్‌కి వ్యతిరేకంగా ఓటు వేశారని పేర్కొన్నారు. తమ కూటమి పక్షాలతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారని విజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రియల్ ప్రభుత్వం ఉండాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఓటింగ్‌కు దూరంగా ఉంటామని చెబుతూ 59 ఎమ్మెల్యేలు ఉన్న డీఎంకే వాకౌట్ చేసింది.తటస్థంగా బీజేపీఅయితే బీజేపీ మాత్రం ఈ ఓటింగ్‌లో 'తటస్థంగా' ఉండాలని నిర్ణయించింది. అన్బుమణి రామదాస్ నేతృత్వంలోని పీఎంకే ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నట్లు వెల్ల

## ఆపరేషన్ స్లెడ్జ్ హ్యామర్' ఇరాన్‌పై దాడులకు అమెరికా ప్లాన్ చేస్తున్న కొత్త ఆపరేషన్



**ఇరాన్ :**పై మళ్లీ దాడులకు దిగాల్సివస్తే కాంగ్రెస్ అనుమతి అవసరం లేకుండా చూసేందుకు అమెరికా () సైన్యం కొత్త వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. పేరు మార్చి 'ఆపరేషన్ స్లెడ్జ్ హ్యామర్)' పేరుతో దాడులు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఆ దేశ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.ఫిబ్రవరి 28న ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్యకు ట్రంప్ యంత్రాంగం 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' అని పేరు పెట్టింది. భీకర యుద్ధం అనంతరం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతోనే ఆపరేషన్ ముగిసిందని ఇటీవల డొనాల్డ్ ట్రంప్ సర్కారు కాంగ్రెస్‌కు తెలిపింది. మరోవైపు యుద్ధం ముగింపు ప్రతిపాదనల విషయంలో ఇరుదేశాల మధ్య తిరస్కరణల పరంపర కొనసాగుతోంది.ఇరాన్ తమతో ఒప్పందానికి రాకపోతే మాత్రం మరోసారి దాడులకు దిగుతామని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. ఈ క్రమంలో చర్చలు విఫలమై ట్రంప్ మళ్లీ యుద్ధం చేపడితే.. అది మరింత తీవ్రంగా ఉంటుందన్న అర్థం వచ్చేలా దానికి 'ఆపరేషన్ స్లెడ్జ్ హ్యామర్' గా పేరు పెట్టాలని అమెరికా సైన్యం యోచిస్తోంది. దీంతోపాటు మరికొన్ని పేర్లను కూడా అది పరిశీలిస్తుంది. ఈ పేరు మార్పుతో కాంగ్రెస్ అనుమతి వచ్చేదాకా కొత్త ఆపరేషన్‌కు 60 రోజుల సమయం దొరుకుతుంది.

# అత్యాచార ఆరోపణల కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ, మే 13:** అత్యాచార ఆరోపణల కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నేరాన్ని, నైతికతను వేర్వేరుగా చూడాలని స్పష్టం చేసింది. పరస్పర అంగీకార సంబంధం అత్యాచారం కాదని పేర్కొంది. పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశారంటూ ఓ వ్యక్తిపై.. మహిళ ఫిర్యాదు చేశారు. చాలా కాలంగా వీరిద్దరూ పరస్పరాంగీకారంతో సహజీవనంలో ఉన్నారు. అయితే పెళ్లి చేసుకోలేదన్న కారణంతో ఇది అత్యాచారం కిందకు వస్తుందంటూ ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు.. ఈ కేసులో నిందితు డికి బెయిల్ మంజూరు చేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధమైన నైతికత, సామాజిక నైతికతకు మధ్య తేడా ఉందని న్యాయస్థానం పేర్కొంది. సమాజం దృష్టిలో తప్పు అయినంత మాత్రాన.. అది నేరం కానక్కర్లేదని అభిప్రాయ పడింది. నేర విచారణలో కేవలం నైతిక విలువల ఆధారంగా శిక్షలు విధించలేమని వెల్లడించింది. యువతీ యువకుల మధ్య సంబంధాలపై న్యాయస్థానం కీలక మార్గదర్శకాలు జారీచేసింది. వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలని.. చట్టం పరిధిలోనే విచారణ ఉంటుందని జస్టిస్ అనూప్‌కుమార్ తెలిపారు. దీంతో పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేశారన్న కేసులో నిందితుడికి ఊరట లభించింది.

# రోడ్లపైకి వచ్చి జెన్-జీ నిరసనలు చేపట్టాలి




**న్యూ ఢిల్లీ :**నీట్-యూజీ 2026 పరీక్షలో పేపర్ లీకేజీలు, అక్రమాల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పరీక్ష రద్దు అయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెన్-జీ (యువత) రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?) జాతీయ కన్వీనర్? అరవింద్ కేజ్రీవాల్ బుధవారం పిలుపునిచ్చారు. 2014 నుంచి ఇప్పటి వరకు దేశంలో 93 కంటే ఎక్కువ పరీక్ష పేపర్ లీజేకీ ఘటనలు జరిగాయన్నారు. దీని వల్ల 6కోట్లకు పైగా యువత ప్రభావితమయ్యారని ఆరోపించారు. తాజా నీట్-యూజీ పేపర్ లీకేజీల్లో సీనియర్ నాయకుల ప్రమేయం ఉందనే అర్థం వచ్చేలా కేజ్రీవాల్ మాట్లాడారు. కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఏవైనా దిద్దుబాటు చర్యలు తీసుకోగలదా అని జెన్-జీని ప్రశ్నించారు. "2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 93 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి. వాటిలో మెజారిటీ పేపర్ లీకేజీలు రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్, గుజరాత్ లాంటి బీజేపీ ప్రభుత్వాలున్న రాష్ట్రాల్లోనే జరిగాయి. దీనివల్ల 6 కోట్ల మంది యువత నష్టపోయారు. అయితే ఈ రాష్ట్రాల్లో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ఉండడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఇటీవలి నీట్ పేపర్ లీకేజీకి రాజస్థాన్ కేంద్ర బిందువుగా మారిందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఇది ఒక అనుమానాన్ని కలిగిస్తోంది. ఈ కేసులో వారి నాయకుల ప్రమేయం ఉందా అదే నిజమైతే, సీబీఐ మాత్రం ఏం చేయగలదు? నేను జెన్-జీని ఓ విషయం అడగాలని అనుకుంటున్నాను. ఇది ఇలాగే కొనసాగాలా నేపాల్, బంగ్లాదేశ్‌లో జెన్-జీ యువత రోడ్లపైకి వచ్చి వారి ప్రభుత్వాలనే మార్చగలిగిన ప్పుడు, మన యువత ఈ పేపర్ లీకేజీ ఘటనలో ప్రమేయం ఉన్న మంత్రులను జైలుకు పంపలేరా మీపై నాకు పూర్తి నమ్మకం ఉంది. పేపర్ లీకేజీ విషయంలో ప్రమేయం ఉన్నవారిని నిలదీయండి. వారిని జైలుకు పంపండి. రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపండి. ఈ నీచమైన ఆటను ముగించండి."- కేజ్రీవాల్ ఆప్ నేషనల్ కన్వీనర్నీట్-యూజీ పరీక్షా విధానంలో సంస్కరణలు నీట్-యూజీ నిర్వహణలో గల వ్యవస్థాగత వైఫల్యాలను చూపుతూ, పరీక్షా విధానంలో సంస్కరణలు కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతేకాదు, ఎన్‌టీఏ స్థానంలో మరింత పటిష్టమైన, స్వయంప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేయాలని కోరింది. నీట్?-యూజీ రీటెస్ట్?ను పర్యవేక్షించడానికి రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఒక ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని ఫైమా విజ్ఞప్తి చేసింది.మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షను ఎన్?టీఏ రద్దు చేసింది. వాట్సాప్? ద్వారా లీక్ అయినట్లు వార్తలు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో అది వాస్తవమేనని తెలిసిందని, అందుకే పరీక్షను రద్దు చేసినట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు ఈ కేసు దర్యాప్తును కేంద్రం సీబీఐకు అప్పగించింది.

# ఐపీఎల్ 2026లో టాప్ 5 ఆటగాళ్ల జాబితా ఇదే




ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో సోషల్ మీడియాలో అత్యధికంగా చర్చించుకుంటున్న ఆటగాళ్ల జాబితాను స్టార్ స్పోర్ట్స్ విడుదల చేసింది. విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఈ జాబితాలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సీనియర్ ఆటగాళ్లు తమ ప్రాభవాన్ని చాటుకుంటూ నెట్టింట రచ్చ చేస్తున్నారు. స్టార్ స్పోర్ట్స్ అందించిన వివరాల ప్రకారం, ఈ సీజన్‌లో 44 శాతం చర్చలతో విరాట్ కోహ్లీ మొదటి స్థానంలో నిలిచాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయినప్పటికీ, విరాట్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండటానికి కోహ్లీ చేసిన 379 పరుగులు కీలక పాత్ర పోషించాయి. 163 స్ట్రైక్ రేట్‌తో ఆయన ఆడుతున్న తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. ధోనీ, రోహిత్.. ఆడకపోయినా క్రేజ్ తగ్గలేదు.. ఈ జాబితాలో మహేంద్ర సింగ్ ధోనీ 21 శాతం చర్చలతో రెండో స్థానంలో నిలిచాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ధోనీ ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు, అయినా ఆయన కోసం వెతికే వారి సంఖ్య తగ్గలేదు. రోహిత్ శర్మ 18 శాతంతో మూడో స్థానంలో ఉండగా, సంజూ శాంసన్ (10%), కేఎల్ రాహుల్ (8%) తర్వాతి స్థానాల్లో నిలిచారు. చెన్నై తరపున ఆడుతున్న సంజూ శాంసన్ 53 సగటుతో 430 పరుగులు చేసి సత్తా చాటుతున్నారు. ఈ సీజన్ లో తన మెరుపు బ్యాటింగ్ తో అందరినీ ఆకర్షించిన 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరు ఈ జాబితాలో లేకపోవడం చర్చనీయాంశమైంది. బీహార్‌కు చెందిన ఈ యువ ఆటగాడు 13 ఏళ్లకే కోటి రూపాయల ఒప్పందం పొంది రికార్డు సృష్టించాడు. గత సీజన్‌లో కేవలం 35 బంతుల్లోనే శతకం బాదిన వైభవ్, ఈ ఏడాది కూడా 236 స్ట్రైక్ రేట్‌తో 440 పరుగులు చేశాడు. ఇంతటి అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ టాప్ 5 జాబితాలో ఆయనకు చోటు దక్కలేదు. ఇతర ఆటగాళ్ల పరిస్థితి.. కేవలం వైభవ్ మాత్రమే కాకుండా అభిషేక్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా వంటి హేమాహేమీలు కూడా ఈ జాబితాలో నిలవలేకపోయారు. దీన్ని బట్టి చూస్తే సోషల్ మీడియాలో సీనియర్ ఆటగాళ్ల వ్యక్తిగత బ్రాండ్ విలువ, వారి చుట్టూ జరిగే చర్చలు ఇంకా బలంగా ఉన్నాయని స్పష్టమవుతోంది. లీగ్ దశ ముగిసే సమయానికి ఈ లెక్కలు మారుతాయేమో చూడాలి.

# పసిడి ప్రియులకు భారీ ఊరట.. రూ.31 వేల వరకు తగ్గిన బంగారం ధర..!




గత కొన్నాళ్లుగా ఆకాశమే హద్దుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు ఒక్కసారిగా కిందికి దిగివచ్చాయి. గడిచిన కొన్ని నెలల్లో రికార్డు స్థాయి ధరలను నమోదు చేసిన బంగారం, ప్రస్తుతం తగ్గుముఖం పట్టడం సామాన్యులకు ఊరటనిస్తోంది. బంగారం ధరలు ఈ ఏడాది ప్రారంభం నుంచి భారీగా పెరిగినప్పటికీ నెమ్మదిగా కిందికి దిగుతూ వస్తున్నాయి. 2026 జనవరి నెలలో బంగారం ధర తులానికి రూ. 1.85వేలకు చేరుకుంది. అంటే అక్కడి నుంచి సుమారు 31 వేల రూపాయలు తగ్గినట్లు గమనించవచ్చు. గత కొన్నేళ్లుగా బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ 2025లో మాత్రం గోల్డ్ రేట్ 80 శాతం మేర పెరిగింది. అయితే తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధర ప్రస్తుతం 24 క్యారెట్ల10 గ్రాముల ధర రూ. 1,53,980 వద్ద ట్రేడవుతుండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,41,150 వద్ద కొనసాగుతోంది. అయితే గత కొన్ని రోజులుగా బంగారం ధర ఇంచుమించు రూ. లక్షా 50 వేల నుంచి లక్షా 55 వేల రూపాయల మధ్య కదలాడుతోంది. ఇక వెండి విషయానికొస్తే.. భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ. 3 లక్షల వరకు వెళ్లింది. అదే ఇతర ప్రాంతాల్లో కిలో వెండి ధర రూ. 2,90,000 వద్ద కొనసాగుతోంది. ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు: 1. మధ్యప్రాచ్యం లో ఉద్రిక్తతలు: పశ్చిమ ఆసి యాలో (ముఖ్యంగా ఇరాన్ -- అమెరికా మధ్య) యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, శాంతి చర్చల కోసం ప్రయత్నాలు జరు గుతున్నాయన్న వార్తలతో ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులను కొంతమేర తగ్గించారు. డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ ప్రతిపాదనలను తిరస్కరించిన పుటికీ, మార్కెట్ శక్తులు ప్రస్తుతానికి అనిశ్చితి తగ్గుతుందని అంచనా వేస్తున్నాయి. 2. ముడి చమురు ప్రభావం: అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు 3 శాతానికి పైగా పెరిగినప్పటికీ, రవాణా మార్గాలైన హోర్ముజ్ జలసంధిపై నెలకొన్న సందిగ్ధత కారణంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. సాధారణంగా చమురు ధరలు పెరిగితే ద్రవ్యోల్బణ భయంతో బంగారం ధర పెరుగుతుంది, కానీ ప్రస్తుతం డాలర్ బలోపేతం కావడం పసిడికి ప్రతిబంధకంగా మారింది. 3. లాభాల స్వీకరణ: 2026 జనవరి నెలలో బంగారం ధర తులానికి రికార్డు స్థాయిలో రూ. 1.85 లక్షలకు తగ్గుతూ వచ్చాయి. భారీ లాభాల్లో ఉన్న ఇన్వెస్టర్లు తమ బంగారాన్ని విక్రయించి నగదుగా మార్చుకోవ డం కూడా ధరల తగ్గుదలకు కారణమైంది.

# కోహ్లీపై కుట్ర.. అలా చేస్తే డబ్బులిస్తామంటూ జర్మన్ మోడల్‌కు బంపర్ ఆఫర్!



కొద్దిరోజుల క్రితం లిజ్ లాజ్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌ను విరాట్ కోహ్లీ లైక్ చేశారంటూ స్క్రీన్‌షాట్లు వైరల్ అయ్యాయి. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. అయితే, ఈ చిన్న విషయాన్ని అడ్డుపెట్టుకుని కోహ్లీ ప్రతిష్టను దెబ్బతీయాలని కొందరు ప్రయత్నించినట్లు లిజ్ తాజాగా బాంబు పేల్చారు. ఒక ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అసలు ఏం జరిగింది? వివాదం నేపథ్యం.. కొద్దిరోజుల క్రితం లిజ్ లాజ్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌ను విరాట్ కోహ్లీ లైక్ చేశారంటూ స్క్రీన్‌షాట్లు వైరల్ అయ్యాయి. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. అయితే, ఈ చిన్న విషయాన్ని అడ్డుపెట్టుకుని కోహ్లీ ప్రతిష్టను దెబ్బతీయాలని కొందరు ప్రయత్నించినట్లు లిజ్ తాజాగా బాంబు పేల్చారు. ఒక ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఆసియా ఖండపు మెస్సీ, రొనాల్డో కోహ్లీ! విరాట్ కోహ్లీని లిజ్ ఆకాశానికెత్తారు. "కోహ్లీ ఆసియా ఖండానికి మెస్సీ, రొనాల్డో లాంటి వారు. అటువంటి గొప్ప క్రీడాకారుడిపై బురద చల్లడం తప్పు" అని ఆమె పేర్కొన్నారు. కేవలం ఒక 'లైక్'ను వివాదం చేయడం సరికాదని, కోహ్లీ ఎప్పుడూ అసభ్యంగా ప్రవర్తించలేదని ఆమె ఆయనకు మద్దతుగా నిలిచారు. కుట్రల వెనుక ఎవరున్నారు? కోహ్లీ వంటి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న ఆటగాడిని లక్ష్యంగా చేసుకుని డబ్బుతో నోరు నొక్కే ప్రయత్నం చేయడం వెనుక ఎవరి హస్తం ఉందనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ వివాదం తర్వాత లిజ్‌కు భారత్‌లో విపరీతమైన గుర్తింపు రావడమే కాకుండా, పలు బ్రాండ్ ఒప్పందాలు, రియాలిటీ షో ఆఫర్లు కూడా క్యూ కట్టినట్లు సమాచారం. అయినప్పటికీ, తన విలువలకు కట్టుబడి ఉంటానని ఆమె చాటిచెప్పారు.

# ప్రైవేట్ జాబ్ చేస్తూ ఈ నెలలో రిటైర్ అవుతున్నారా?




ప్రైవేట్ రంగంలో పనిచేసే లక్షలాది మంది ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత ఒక పెద్ద ఆందోళనగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీవితాంతం స్థిరమైన పెన్షన్ హామీ లేకపోవడంతో, వృద్ధాప్యంలో ఆదాయం ఎలా వస్తుందనే ప్రశ్న చాలా మందిని కలవరపెడుతుంది. అయితే ప్రతి నెలా జీతం నుండి ్రాఖీ కట్ అవుతున్న ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (జూఖీూ) ఆధ్వర్యంలోని ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్ (జుూూ) ఒక ముఖ్యమైన భరోసాను అందిస్తోంది. చాలామంది ఉద్యోగులు ్రాఖీలో జమయ్యే మొత్తం పదవీ విరమణ సమయంలో ఒకేసారి లభిస్తుందని మాత్రమే భావిస్తారు. కానీ ఇందులో ఒక కీలక అంశం జుూూ. ఉద్యోగి జీతం నుంచి కట్ అయ్యే ్రాఖీతో పాటు, యజమాని చెల్లించే వాటాలో ఒక భాగం జుూూ ఖాతాలో జమ అవుతుంది. ఈ మొత్తం ఉద్యోగి పదవీ విరమణ తర్వాత నెలవారీ పెన్షన్ రూపంలో అందుతుంది. ఈ పెన్షన్ పొందడానికి కనీసం 10 సంవత్సరాల పెన్షన్‌కు అర్హత గల సర్వీస్ పూర్తి చేయాలి. అలాగే పూర్తి పెన్షన్ ప్రయోజనం పొందాలంటే ఉద్యోగి వయస్సు 58 సంవత్సరాలు పూర్తి కావాలి. ఇక్కడ పెన్షన్ అర్హత గల జీతం విషయంలో ఒక ముఖ్యమైన నిబంధన ఉంది. జుూఖీూ ప్రస్తుత నియమాల ప్రకారం.. పెన్షన్ లెక్కించేందుకు గరిష్ట జీత పరిమితి నెలకు రూ. 15,000 మాత్రమే. అంటే ఉద్యోగి బేసిక్ జీతం ఎంత ఎక్కువగా ఉన్నా, పెన్షన్ మాత్రం రూ. 15,000 ఆధారంగానే లెక్కించబడుతుంది. ఉదాహరణకు కన్నయ్య అనే ఉద్యోగి మే 2026లో పదవీ విరమణ చేస్తున్నారని, అతను మొత్తం 50 సంవత్సరాలు జుూూ కాంట్రిబ్యూషన్ చేశాడని అనుకుందాం. అప్పుడు అతని పెన్షన్ లెక్కింపు ఇలా ఉంటుంది: (15,000 ఐ 50)్ల 70 = రూ. 10,714 (సుమారుగా). అంటే కన్నయ్యకు పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా సుమారు రూ. 10,714 పెన్షన్ వస్తుంది. అయితే ఈ పథకంలో వయస్సు కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగి 58 ఏళ్లు పూర్తి కాకముందే పెన్షన్ తీసుకోవాలని నిర్ణయిస్తే, ప్రతి సంవత్సరం 4 శాతం చొప్పున పెన్షన్‌లో కోత పడుతుంది. ఉదాహరణకు 50 ఏళ్ల వయస్సులోనే పెన్షన్ ప్రారంభిస్తే, మొత్తం పెన్షన్‌లో గణనీయమైన తగ్గుదల ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందువల్ల జుూఖీూ-జుూూ పథకం ప్రైవేట్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో కనీస స్థిర ఆదాయాన్ని అందించే ఒక ముఖ్యమైన ఆర్థిక రక్షణగా మారుతోంది.

# సొంత ఆటగాడిని శిక్షించిన సీఎస్‌కే.. కారణంఏంటో తెలుసా



ఈ సీజన్ లో సంచలన నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న చెన్నై సూపర్ కింగ్స్, తాజాగా తన నెట్ బౌలర్ జిషన్ ఆదిల్‌ను శిక్షించింది. ఢిల్లీకి చెందిన ఈ లెగ్ స్పిన్నర్ గత ఏడాది నుంచి సీఎస్‌కే శిబిరంలో కొనసాగుతున్నాడు. అయితే, జట్టు ప్రాక్టీస్ సెషన్లకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా అతను నిబంధనలను అతిక్రమించినట్లు యాజవాన్యం గుర్తించింది. ప్రాక్టీస్ నెట్స్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో సహా ఇతర ప్రముఖ ఆటగాళ్లకు బౌలింగ్ చేస్తున్న దృశ్యాలను అతను నెట్టింట పంచుకోవడంతో ఈ వివాదం మొదలైంది. జట్టు వ్యూహాల గోప్యతకే ప్రాధాన్యంచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం, ఆటగాళ్లు తమ వ్యక్తిగత ప్రచారం కోసం జట్టు శిక్షణకు సంబంధించిన వీడియోలు లేదా రీల్స్ చేయకూడదు. ఇలాంటి వీడియోలు ప్రత్యర్థి జట్లకు జట్టు వ్యూహాలను, ఆటగాళ్ల లోపాలను వెల్లడించే అవకాశం ఉందని ఫ్రాంచైజీలు ఆందోళన చెందుతున్నాయి. అందుకే, జిషన్ ఆదిల్ పోస్ట్ చేసిన వీడియోలను వెంటనే తొలగించాలని సీఎస్‌కే ఆదేశించింది. వృత్తిపరమైన నిబద్ధతను కాపాడటానికి, ఆటపై ఏకాగ్రత దెబ్బతినకుండా ఉండటానికి ఈ చర్య తీసుకున్నట్లు జట్టు స్పష్టం చేసింది. క్షమాపణలు కోరుతూ జిషన్ ఆదిల్ ప్రకటన. యాజమాన్యం చర్యల అనంతరం జిషన్ ఆదిల్ తన ఇన్స్టాగ్రామ్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేశాడు. అందులో అతను ఇలా పేర్కొన్నాడు: "హాయ్ అందరికీ, నేను సీఎస్‌కే క్యాంప్ నుంచి పోస్ట్ చేసిన బౌలింగ్ వీడియోలు మీ ఆదరణతో వైరల్ అయ్యాయి. కానీ, కొన్ని కారణాల వల్ల ఆ వీడియోలను తొలగించమని మేనేజ్మెంట్ నన్ను కోరింది. దీని వల్ల మీకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరుతున్నాను. భవిష్యత్తులో నిబంధనలకు లోబడి మంచి కంటెంట్‌ను మీకు అందిస్తాను. మీ మద్దతు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరు కుంటున్నాను." కఠినతరం అవుతున్న ఐపీఎల్ నిబంధనలు.. కేవలం సీఎస్‌కే మాత్రమే కాకుండా, ఇతర జట్లు కూడా సామాజిక మాధ్యమాలపై నిఘా పెంచాయి. గతంలో అర్ష్‌దీప్ సింగ్ ఐపీఎల్ వ్లాగ్‌ల విషయంలో కూడా పంజాబ్ కింగ్స్ ఇలాగే స్పందించింది. జట్టు ప్రతిష్టను కాపాడటం, ఆటగాళ్లు కేవలం ఆటపైనే దృష్టి సారించేలా చూడటమే లక్ష్యంగా బీసీసీఐ, ఫ్రాంచైజీలు ఈ కఠిన నిబంధనలను అమలు చేస్తున్నాయి.

# ఈ బ్యాంకుకు ఆర్బీఐ బిగ్ షాక్.. లైసెన్స్ రద్దు.. డిపాజిట్ల పరిస్థితి ఏంటి?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మే 12 మంగళవారం నాడు సర్వోదయ సహకార బ్యాంకు లైసెన్సును రద్దు చేసింది. బ్యాంకుకు తగినంత మూలధనం లేకపోవడం, తక్కువ ఆర్జన సామర్థ్యం, బ్యాంకింగ్ నియంత్రణ చట్టంలోని నిబంధనలను పాటించకపోవడాన్ని ఈ చర్యకు కారణాలుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేర్కొంది. మే 12, 2026 నుండి ఈ సహకార బ్యాంకు తన బ్యాంకింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తుందని ఆర్‌బిఐ తెలిపింది. బ్యాంకును మూసివేసే ప్రక్రియను ప్రారంభించి ఒక లిక్విడేటర్‌ను నియమించాలని మహారాష్ట్ర సహకార కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్‌ను కూడా ఆదేశించింది. ఆర్‌బిఐ ప్రకారం.. ఆ బ్యాంకుకు తగినంత మూలధనం, ఆర్జన సామర్థ్యం లేకపోవడంతో పాటు, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం కింద అనేక నియంత్రణ అవసరాలను పాటించడంలో విఫలమైంది. బ్యాంకును కార్యకలాపాలు కొనసాగించ డానికి అనుమతించడం డిపాజిటర్ల ప్రయోజనాలకు, ప్రజా ప్రయోజనాలకు హానికరం అని ఆర్‌బిఐ ఇంకా పేర్కొంది. దాని ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, బ్యాంకు తన ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించలేదని ఆర్‌బిఐ అభిప్రాయపడింది. చేతిలో కన్ఫర్మ్ రైలు టికెట్ ఉన్నా.. రూ. 2560 జరిమానా.. కారణం ఇదే..! బ్యాం కును దాని బ్యాంకింగ్ వ్యాపారాన్ని కొనసాగించడానికి అనుమతిస్తే, అది ప్రజా ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని కూడా అది జోడించింది. దాని లైసెన్సును రద్దు చేసిన తరువాత, డిపాజిట్ల స్వీకరణ, తిరిగి చెల్లింపుతో సహా బ్యాంకింగ్ వ్యాపారాన్ని నిర్వహించకుండా బ్యాంకును తక్షణమే నిషేధించారు. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (ఐ×జ+జ) నుండి డిపాజిటర్లు రూ. 5 లక్షల వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవడానికి అర్హులని ఆర్‌బిఐ తెలిపింది. బ్యాంకు సమర్పించిన డేటా ప్రకారం, సమగ్ర ఆదేశాలు అమల్లోకి వచ్చిన తేదీ నాటికి, సుమారు 98.36 శాతం డిపాజిటర్లు ఐ×జ+జ నుండి తమ డిపాజిట్ల పూర్తి మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవడానికి అర్హులుగా ఉన్నారు. ఐ×జ+జ, 2026 మార్చి 31 వరకు ఇన్సూరెన్స్ చేయబడిన డిపాజిట్ల కోసం రూ. 26.72 కోట్లు చెల్లించింది.

# ప్రైవేట్ జెట్, విలాసవంతమైన ఇల్లు, కాస్ట్లీ కార్లు.



రచితా రామ్ శాండల్‌వుడ్‌లో బాగా డిమాండ్ ఉన్న నటి. ఈ అందాల భామకు వివిపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. కన్నడ ఇండస్ట్రీకి చెందిన ఈ చిన్నది తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.. సుమారు 12 సంవత్సరాలుగా కన్నడ చిత్ర పరిశ్రమలో రాణిస్తున్న రచితా రామ్ తెలుగులో సూపర్ మచ్చి అనే సినిమాలో నటించింది. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కూలి సినిమాలో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించింది. రచితా రామ్ కన్నడలో చాలా పాపులర్ హీరోయిన్. అక్కడ శివరాజ్‌కుమార్, పునీత్ రాజ్‌కుమార్, సుదీప్, దర్శన్, గణేష్ వంటి దాదాపు అందరు స్టార్ నటులతో స్క్రీన్ షేర్ చేసుకుంది. ఆమె 12 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో రాణిస్తుంది. కన్నడ ఇండస్ట్రీలో ఈ భామ స్టార్ హీరోయిన్. అలాగే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికల జాబితాలో ఈ అమ్మడు ఒకరు. రచితా రామ్ ఒక్కో సినిమాకు సుమారు 3-4 కోట్లు అందుకుంటుంది ఈ చిన్నది.రచితా రామ్ కన్నడలో చాలా పాపులర్ హీరోయిన్. అక్కడ శివరాజ్‌కుమార్, పునీత్ రాజ్‌కుమార్, సుదీప్, దర్శన్, గణేష్ వంటి దాదాపు అందరు స్టార్ నటులతో స్క్రీన్ షేర్ చేసుకుంది. ఆమె 12 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో రాణిస్తుంది. కన్నడ ఇండస్ట్రీలో ఈ భామ స్టార్ హీరోయిన్. అలాగే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికల జాబితాలో ఈ అమ్మడు ఒకరు. రచితా రామ్ ఒక్కో సినిమాకు సుమారు 3-4 కోట్లు అందుకుంటుంది ఈ చిన్నది.ఆమెకు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. రచితా రామ్ రియాలిటీ షోలలో కూడా కనిపిస్తుంది. ఆమె కొన్ని టీవీ షోల్లోనూ జడ్జ్ గా కూడా పాల్గొంటుంది. రచితా రామ్ సినిమాలు, టీవీ షోలతో చేతినిండా సంపాదిస్తుంది.

# ఆమె నా షర్ట్ పట్టుకొని.. చెడామడా తిట్టేసింది..



వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారు. కామెడీ హీరోగా కెరీర్ మొదలు పెట్టిన నరేష్, సీరియస్ సినిమాలతోను ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఇటీవలే నరేష్ నటించిన సినిమాలు మంచి విజయాన్ని అందుకుంటున్నాయి. ఎన్నో వైవిధ్యమైన సినిమాలు చేసిన నరేశ్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ సినిమా కితకితలు. అల్లరి నరేష్, గీతాసింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన హాస్యభరిత చిత్రం కితకితలు తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఈ చిత్రం విడుదలైన తర్వాత సాధించిన విజయం, దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాలను నరేష్ గతంలో ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ చిత్రంలో గీతాసింగ్ వంటి నటిని హీరోయిన్‌గా తీసుకోవడం పట్ల మొదట తన తండ్రి, చిత్ర నిర్మాతతో సహా అనేకమందికి సందేహాలు కలిగాయని నరేష్ వెల్లడించారు. ఆ సమయంలో తాను కొన్ని హిట్స్‌లో ఉన్నందున, ఈ సబ్జెక్ట్, హీరోయిన్ ఎంపికపై ప్రశ్నలు ఒక ఐశ్వర్యా రాయ్ లాంటి భార్యను కోరుకునే వ్యక్తికి కల్పనారాయ్ లాంటి భార్య వస్తే ఎలా ఉంటుంది అనేదేనని నరేష్ వివరించారు. చిత్ర యూనిట్ లో కొంతమందిలో భయం ఉన్నప్పటికీ, నరేష్ తండ్రి కథపై పూర్తి నమ్మకం ఉంచారు. అయినప్పటికీ, బడ్జెట్ విషయంలో చాలా కట్టుదిట్టంగా వ్యవహరించారు. మొదట మూడు కోట్ల బడ్జెట్ అనుకున్నప్పటికీ, బయటి వారి సందేహాలు, "ఈ సినిమా ఆడుతుందా? లావు హీరోయిన్‌ను పెడితే ఎవరు చూస్తారు?" వంటి ప్రశ్నలతో బడ్జెట్‌ను 80-90 లక్షలకు తగ్గించారట. సినిమా షూటింగ్‌ను కూడా సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే నిర్వహించి, వారాంతాల్లో సెలవులు ఇచ్చారట. ఈ కట్టుదిట్టమైన బడ్జెట్‌తో తెరకెక్కిన కితకితలు సినిమా అంచనాలకు మించి ఎనిమిది కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి అద్భుత విజయం సాధించింది. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. గీతాసింగ్‌కు ఈ చిత్రం జీవితకాల గుర్తింపును తెచ్చిపెట్టిందని నరేష్ అన్నారు. ఈ రోజుకీ ఆమె ఎక్కడ కనిపించినా ప్రజలు ఆమెను కితకితలు హీరోయిన్‌గానే గుర్తిస్తారని, ఆమె అంతకు ముందు అనేక సినిమాలు చేసినప్పటికీ, ఈ చిత్రమే ఆమెకు నిజమైన "క్లెయిమ్ టు ఫేమ్" అని నరేష్ తెలిపారు. గీతాసింగ్ నటనకు, అంకితభావానికి నరేష్ ప్రశంసలు కురిపించారు. ఆమె సినిమా కోసం డబ్బింగ్ స్వయంగా చెప్పుకోవడంతో పాటు ఎంతో కష్టపడ్డారని, సినిమాలో నరేష్‌కంటే ఎక్కువ డైలాగులు ఆమెకే ఉన్నాయని గుర్తు చేశారు.

# వారణాసి కోసం ఇంత కష్టమా



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్న సినిమా వారణాసి. ఈ మూవీ కోసం పాన్ ఇండియా అడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ కొన్ని నెలలుగా షూటింగ్ జరుగుతుంది. ఇటీవలే కీలక షెడ్యూల్ పూర్తి చేసుకోగా.. ఆ వెంటనే మహేష్ జర్మనీకి వెళ్లి పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఎప్పటిలాగే మహేష్ వెకేషన్ కోసం వెళ్లారని అంతా భావించారు. కానీ తాజాగా ఈ సినిమా గురించి ఓ ఆసక్తికర విషయం ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజాగా ఆయన సోషల్ మీడియాలో పంచుకున్న ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. ప్రస్తుతం తాను వారణాసి కోసం ప్రత్యేక శిక్షణ తీసుకునేందుకు అక్కడికి వెళ్లినట్లు తెలుస్తోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం మహేష్ ఇప్పుడు జర్మనీలోని బ్లాక్ ఫారెస్ట్ లో ఉన్నారు. అక్కడ ఆయన ఫిట్నెస్, వెల్ నెస్ నిపుణులు డాక్టర్ హ్యారీ కోనిగ్ పర్యవేక్షణలో ట్రెక్కింగ్ ట్రైనింగ్ తీసుకుంటున్నారు.ప్రస్తుతం మహేష్ ఫోటోస్ నెట్టింట వైరల్ గా మారాయి. ప్రపంచంతోపాటు కాలాన్ని చుట్టేసే సాహసికుడి కథతో ఎపిక్ యాక్షన్ అడ్వెంచర్ సినిమాగా వారణాసి చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో ట్రెక్కింగ్ తో కూడిన యాక్షన్ సీన్స్ సైతం ఉండనున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు మహేష్ ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నట్లు అర్థమవుతుంది. ఇటీవల విడుదలైన మహేష్ ఫస్ట్ లుక్ గ్లింప్స్ మరింత హైప్ క్రియేట్ చేసుకుంది. ఈమూవీలో ఇందులో రుద్రగా, శ్రీరాముడిగా కనిపించనున్నారు.ఈ చిత్రం కొత్త షెడ్యూల్ తిరిగి జూన్ లో మొదలయ్యే అవకాశం ఉంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ మూవీలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో నటిస్తుంది. అలాగే మలయాళీ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.





# చిన్నప్పుడు ఆ తెలుగు నటుడి ఇంట్లో దొంగతనం చేసిన సూర్య హెల్ప్ చేసిన కార్తీ

తమిళ స్టార్ హీరోలు సూర్య, కార్తీలకు తెలుగులోనూ మంచి మార్కెట్ ఉంది. వీరు నటించిన సినిమాలన్నీ తెలుగులోనూ రిలీజవుతుంటాయి. అలా ప్రస్తుతం సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'కరుప్పు' తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆర్జే బాలాజీ తెరకెక్కించిన ఈ సినిమాలో సౌతిండియన్ బ్యూటీ క్వీన్ త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన టీజర్స్, గ్లింప్స్, సాంగ్స్, ట్రైలర్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా మే14న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లను విస్తృతంగా చేస్తోంది చిత్ర బృందం. ఇందులో భాగంగా సోమవారం (మే11) కరుప్పు చిత్ర బృందం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సూర్యతో పాటు ఆయన తమ్ముడు కార్తీ కూడా ప్రత్యేక అతిథిగా హాజరయ్యాడు. ఒకే వేదికపై అన్నదమ్ములు కనిపించడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అయ్యారు.వీరభద్రుడు ప్రీ రిలీజ్ ఈవెంట్ కు యాంకర్ సుమ హోస్ట్ గా వ్యవహరించింది. ఈ సందర్భంగా సుమ కనకాల అడిగిన సరదా ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ సూర్య తన చిన్ననాటి జ్ఞాపకాలను అభిమానులతో పంచుకున్నారు. చిన్నప్పుడు తాను, కార్తీ కలిసి చేసిన ఓ అల్లరి పని గురించి చెప్పి అందరినీ కడుపుబ్బా నవ్వించాడు.. 'మేం చిన్నప్పుడు తెలుగు నటుడు నూతన్ ప్రసాద్ గారి ఇంటి పక్కనే ఉండేవాళ్లం. వాళ్లింట్లో పెద్ద మామిడికాయ చెట్టు ఉండేది. మా ఇంటి సన్ షేడ్ ఎక్కి వాళ్ల ఇంట్లోకి దూకి మామిడికాయలు దొంగతనం చేసేవాళ్లం. నేను పైకి ఎక్కేందుకు కార్తీ సహాయం చేసేవాడు. మామిడికాయలు తెచ్చాక వాటిని భాగాలు వేసుకునేప్పుడు ఎవరికి ఎక్కువ రావాలనే విషయంలో ఇద్దరం గొడవపడేవాళ్లం' అని చిన్నప్పటి క్షణాలను గుర్తు తెచ్చుకున్నాడు సూర్య.

# జబర్దస్త్ నూకరాజు ఆడి పాడిన పాట..



జబరస్త్ కామెడీ షో ద్వారా పాపులర్ అయిన వారిలో నూకరాజు ఒకరు. 'పటాస్' షో లో స్టాండప్ కమెడియన్ గా కెరీర్ ప్రారంభించిన అతను తక్కువ సమయంలోనే మంచి కమెడియన్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక జబర్దస్త్ షో తో మరింత క్రేజ్ సొంతం చేసుకున్నాడు. కేవలం కమెడియన్ గానే కాకుండా రైటర్ గానూ, సింగర్ గానూ సత్తా చాటుతున్నాడు నూకరాజు. జబర్దస్త్ లో అద్దిరిపోయే స్కిట్స్ రాసే అతను పాటలు కూడా రాస్తున్నాడు. వాటిని లయబద్ధంగా ఆలపిస్తున్నాడు. ఇక పటాస్ షో చేస్తున్న సమయంలోనే నూకరాజుకు ఆసియా పరిచయమైంది. బుల్లితెరపై వీరి జోడికి మంచి క్రేజ్, పాపులారిటీ ఉంది. టీవీ వేదికలపై వీరు చేసే కామెడీ స్కిట్స్ కు చాలా మంది అభిమానులు ఉన్నారు. అయితే నూకరాజు, ఆసియా రీల్ లైఫ్ లోనే కాదు, రియల్ లైఫ్ లోనూ ప్రేమలో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. అందుకు తగ్గట్టుగానే వీరిద్దరూ కలిసి ఎన్నో యూట్యూబ్ వీడియోలు చేస్తున్నారు. ప్రైవేట్ ఆల్బమ్స్ కూడా చేస్తూ అలరిస్తున్నారు. అలా ఈ లవ్ బర్డ్స్ కలిసి నటించిన ఓ సాంగ్ ఇప్పుడు యూట్యూబ్ ను షేక్ చేస్తోంది. మిలియన్ల కొద్దీ వ్యూస్ రాబడుతూ రికార్డులు బద్దలు కొడుతోంది.కేవలం యూట్యూబ్ లోనే కాదు ఇన్ స్టా గ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్, వాట్సప్ స్టేటసుల్లోనూ ఈ పాటనే ఎక్కువగా వినిపిస్తోఇంది. అన్నట్లు ఈ పాటను నూకరాజు స్వయంగా పాడడం విశేషం. ఇక డ్యాన్స్ కూడా కుమ్మేశాడీ జబర్దస్త్ కమెడియన్. అతనికి తోడుగా ఆసియా కూడా ఎంతో అందంగా కనిపించింది. అలాగే ఎనర్జిటిక్ డ్యాన్స్ తో సాంగ్ కు మరింత ఊపు తెచ్చింది. బావ మరదల్లు సరదాగా పాడుకున్నట్లుగా సాగే ఈ పాటకు ఇప్పటివరకు సుమారు 4.9 కోట్ల వ్యూస్ వచ్చాయి.

# రెండు సార్లు ఆ హీరోతో నటించే ఛాన్స్ మిస్ చేసుకున్నా



చిరంజీవితో వచ్చిన మొదటి అవకాశం ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో తెరకెక్కిన అల్లుడ మజాకా చిత్రంలో సిస్టర్ క్యారెక్టర్. చిరంజీవితో స్క్రీన్‌పై కలిసి డాన్స్ చేయాలనే తన ఆశయానికి సిస్టర్ పాత్ర అడ్డుపడుతుందని భావించి, ఆ పాత్రను సున్నితంగా తిరస్క రించారట. ఆతర్వాత, ఆ పాత్రను నటి ఊహ పోషించారు. ఒకవేళ సిస్టర్ గా నటిస్తే చిరంజీవితో రొమాంటిక్ లేదా డాన్స్ పార్ట్‌నర్‌గా నటించే అవకాశాలను దూరం చేస్తుందని ఆమె భావించారట.చిరంజీవితో వచ్చిన మొదటి అవకాశం ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో తెరకెక్కిన అల్లుడ మజాకా చిత్రంలో సిస్టర్ క్యారెక్టర్. చిరంజీవితో స్క్రీన్‌పై కలిసి డాన్స్ చేయాలనే తన ఆశయానికి సిస్టర్ పాత్ర అడ్డుపడుతుందని భావించి, ఆ పాత్రను సున్నితంగా తిరస్కరించారట. ఆతర్వాత, ఆ పాత్రను నటి ఊహ పోషించారు. ఒకవేళ సిస్టర్ గా నటిస్తే చిరంజీవితో రొమాంటిక్ లేదా డాన్స్ పార్ట్‌నర్‌గా నటించే అవకాశాలను దూరం చేస్తుందని ఆమె భావించారట.రెండో అవకాశం ఎడిటర్ మోహన్ నిర్మించిన హిట్లర్ చిత్రంలో వచ్చింది. ఈ చిత్రంలో నటుడు రాజేంద్ర ప్రసాద్ పక్కన ఒక ముఖ్యమైన పాత్రలో నటించాల్సింది. అయితే, అప్పట్లో ఆమె తమిళంలో రాంకీతో కలిసి తడయం చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నారట. విజయశాంతి స్వంత నిర్మాణ సంస్థలో రూపొందిన ఆ చిత్రం కారణంగా, హిట్లర్ సినిమాలో అవకాశం కూడా ఆమె చేతి నుంచి జారిపోయిందని తెలిపారు ఇంద్రజ.

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907